# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 17, మార్చి 2024 | 16 పేజీలు


## అభివృద్ధికి కేరాఫ్‌గా మారనున్న మంథని నియోజకవర్గం



**వందరోజుల్లో రూ.335 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం**

**జెట్ స్పీట్ స్పీడ్‌గా నియోజకవర్గం అభివృద్ధి**

**రోజు అర్ధరాత్రి వరకు అభివృద్ధి పై మంత్రి శ్రీధర్‌బాబు కసరత్తు**

మంథని - ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై వందరోజులు కాకముందే మంథని నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తనదైనశైలీలో జెట్‌స్పీడ్‌గా అభవృద్ధి పనులు చేపట్టుతున్నారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజులు పూర్తి చేసుకోకముందే మంథని నియోజకవర్గానికి రూ.335కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

2లో...

## భారీగా నగదు పట్టివేత



**కరీంనగర్ ప్రతిమ మల్టీప్లెక్స్ హోటల్ నందు ఆకస్మిక తనిఖీ**

**పట్టుబడిన నగదును ఐటీ అధికారులకు అప్పగించిన పోలీసులు**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ నడిబొడ్డున గల ప్రతిమ మల్టీప్లెక్స్ నందు పెద్ద మొత్తంలో అన్ అకౌంటబుల్ నగదు ఉన్నదనే విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి టౌన్ ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో ఇద్దరు ఏసీపీలు, ముగ్గురు ఇన్‌స్పెక్టర్‌లు, ఐదుగురు సబ్ ఇన్‌స్పెక్టర్‌లు, ఇతర సిబ్బంది, మొత్తం దాదాపు 30 మంది పోలీసులు హోటల్‌పై మెరుపు దాడి చేసి తనిఖీలు చేపట్టారు.

2లో..

## మోగిన ఎన్నికల నగారా



**మే నెల 13న ఎన్నికలు**

**జూన్ నెల 4న ఫలితాలు**

**శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు బంద్**

**ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలి**

**ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ సెంటర్**

**సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘలపై ఫిర్యాదు చేయవచ్చు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి**

2లో..

సిరిసిల్ల బ్యూరో, మార్చి 16, ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ శనివారం కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. 2024 జాతీయ సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. శనివారం నుంచి ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో ప్రభుత్వ పరమైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు వంటివి నిర్వహించకూడదని జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి కలెక్టర్ పేర్కొన్నారు. సభలు సమావేశాలు వంటివి నిర్వహించుకోవాల్సి వచ్చినా, తప్పనిసరిగా ఎన్నికల అధికారి అనుమతి ఉంటేనే నిర్వహించాల్సి ఉంటుంది. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18వ తేదిన పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఆ రోజు నుంచి నామినేషన్లు వేయడం ప్రారంభించి ఏప్రిల్ 25వ తేది వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 26న వచ్చిన నామినేషన్లు స్క్రూట్నీ చేస్తారు. ఏప్రిల్ 29వ తేదిన ఎవరైనా నామినేషన్ వేసిన వారిలో ఉపసంహరించుకునే ఉద్దేశం ఉంటే ఆరోజు ఉపసంహరణ చేసుకోవచ్చు. ఇక తెలంగాణలో 17లోక్‌సభ స్థానాలకు ఇటీవల ఖాళీ అయిన కంటోన్మెంట్ ఆసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక మే 13వ తేదిన ఒకేరోజు ఎన్నికలు జరగనున్నాయి.

**పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా**

## తనిఖీ చేసిన సిపి



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అంతర్గాం, రామగుండం పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- పేరంట్, టీచర్స్ సమావేశం, పాఠశాల వార్షికోత్సవంలో కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి అమర్ నగర్‌లోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్, పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించడం కోసం ఉపాధ్యాయులు నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి ఐదు అంశాలలో పని చేస్తే విద్యార్థి భవిష్యత్‌కు మంచి బాటలు వేయగలుగుతామని కలెక్టర్ తెలిపారు.



2లో..

# మోగిన ఎన్నికల నగారా



ఇక తెలంగాణలో 17లోక్‌సభ స్థానాలకు ఇటీవల ఖాళీ అయిన కంటోన్మెంట్ ఆసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక మే 13వ తేదిన ఒకేరోజు ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో ఇంకా దశలవారీగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండడంతో మే13న ఓట్లు వేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఓటర్లు ఎన్నికల ఫలితాల కోసం సుదీర్ఘంగా జూన్4వ తేది వరకు ఎదురుచూడాల్సి ఉంటుంది. పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహరించాలని జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి కోరారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్‌లతో కలిసి జిల్లాలో సాదారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబందించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబందించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందన్నారు. ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఏప్రిల్ 26న నామినేషన్‌ల పరిశీలన, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని మే 13న పోలింగ్, జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 4 లక్షల 70 వేల 634 మంది ఓటర్లు, 160 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలన్నారు. జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అసవరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఓటరుకు రెండు కిలోమీటర్ల రేడియస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలక కమిషన్ సాదారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందన్నారు. మతం,కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విదంగా వ్యాఖ్యలు చేయడం నిషేదమని ఓటర్లను ప్రలోబాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడడం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో పద్దతి ద్వారా అనుమతులు అందిస్తామని ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందన్నారు. రాత్రి పది గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించుకోవడానికి వీలులేదన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు ప్రార్థన స్థలాలలో, పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసిసి సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, వీడియో సర్వేలెన్స్ బృందాలను ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు. సమీకత జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర సరిహద్దుల్లో 7 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 24 గంటల పాటు గట్టి నిఘా ఉంచామని ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికల నిర్వహణకు అసవరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డిపిఆర్ఓ వి శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్‌గా మారనున్న మంథని నియోజకవర్గం

మొదటి పేజి తురువాయి..

దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజులు పూర్తి చేసుకోకముందే మంథని నియోజకవర్గానికి రూ.335కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అదేవిదంగా రాష్ట్రంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లా నియోజకవర్గాలకు ధీటుగా మంథని నియోజకవర్గమును అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పిన విధంగానే నేడు మంత్రి శ్రీధర్‌బాబు జెట్ స్పీడ్‌గా వివిధ అభివృద్ధి పనులకు నిదులను మంజూరు చేయిస్తూ అధికారులను పనుల విషయంలో పరుగులు పెట్టిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటినుండే మంథని నియోజకవర్గంలో అభివృద్ధి చేయాలనే తపనతో అనే శాఖలపైన నిరంతరం రివ్యూలు నిర్వహించటంతో పాటు మంథని నియోజకవర్గంలోని అధికారులతో ప్రజాప్రతినిధులతో రివ్యూలు నిర్వహిస్తూ అవసరమైన మేరకు నిదులు మంజూరు చేయటం జరుగుతుంది. దీనితో అన్ని శాఖల అధికారులు వారి పరిధిలోని అభివృద్ధి పనులను గ్రౌడింగ్ చేసే పనిలో నిమగ్నమైనారు. మంత్రి శ్రీధర్‌బాబు వందరోజుల లోపు మంజూరు చేసిన వాటిలో ప్రధానంగా మంథని పట్టణం నుండి గోదావరి నదివరకు నాలుగులైన్ల రహదారితో పాటు గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి రూ.125 కోట్లను మంజూరు చేయించారు. అదేవిధంగా మంథని నియోజకవర్గమునకు ఎన్ఆర్ఈజిఎస్ కింద రూ. 50కోట్ల నిదులు మంజూరు తో పాటు పనులు కూడ చకచక సాగుతున్నాయి. అదేవిదంగా పెద్దపల్లి నుండి రాజాపూర్ వరకు రూ. 34కోట్లతో నాలుగులైన్ల రహదారి, రాజాపూర్ నుండి అడవి సోమన్ పల్లి వరకు నాలుగులైన్ల రహదారి రూ. 45కోట్లు మంజూరుగాకాగా ప్రస్తుతం పనులు సైతం ప్రారంభం అయ్యాయి. కొయ్యూర్ నుండి రుద్రారం వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ. 20కోట్లు, ధన్వాడ నుండి దామెరకుంట వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ. 30కోట్లు మంజూరైయ్యాయి. అదేవిధంగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి నుండి ఓడేడ్ వరకు రహదారి నిర్మాణం కోసం రూ. 30కోట్లు మంజూరైయ్యాయి. వేసవి ఎద్దడి నివారణ కోసం రూ. 1కోటి నిధులు మంజూరైయ్యాయి. ప్రతాపగిరి గుట్టపైన లక్ష్మిదేవర జాతర కోసం రూ. 20లక్షలు, నియోజకవర్గంలోని మిని మేడారం జాతర స్థలాల అభివృద్ధి కోసం రూ. 20లక్షలు మంజూరైయ్యాయి. వందరోజుల్లో ప్రస్తుతం రూ. 335 కోట్లు మంజూరు కావటంతో పాటు పనులు కూడ ప్రారంభమైయ్యాయి. ఇదే కాకుండా పెద్దపల్లి నుండి కాటారం వరకు ఉన్న రహదారిని నేషల్‌హైవేగా మార్చటానికి ప్రభుత్వం నుండి కే ంద్రానికి ప్రతిపాదనలు పంపించటం జరిగింది. మంథని బస్‌డిపోకు రాజధాని ఎసి బస్సుతీసుక రావటం జరిగింది. మూడు నెలల్లోనే పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి జరగటంతో మరో 5సంవత్సరాల్లో ఎంత మేరకు అభివృద్ధి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇదే తరహాలో నియోజకవర్గం అభివృద్ధి జరుగుతే గజ్వేల్, సిరిసిల్లా, సిద్దిపేట నియోజకవర్గాలను మించి మంథని నియోజకర్గం అభివృద్ధి జరుగుతుందనటంలో సందేహం లేదు.

**మరో రూ. 500కోట్ల మేర అభివృద్ది పనులకు ప్రతిపాదనలు...** మంథని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి గాను ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు మరో రూ. 500 కోట్ల మేర అభివృద్ధి పనులు చేయటానికి వివిధ శాఖల ద్వార ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలు కావటంతో వీటిని ఎన్నికల అనంతరం నిధులు మంజూరు అయ్యే అవకాశం కనిపిస్తుంది. వీటిలో ప్రధానంగా వెంకటాపూర్ నుండి దామెరకుంట వరకు డబుల్‌రోడ్డు నిర్మాణంతో పాటు మానేరు నదిపైన వంతెన నిర్మాణం, మంథని మున్సిపాలిటిని ఆధర్శవంత మున్సిపాలిటిగా తీర్చిదిద్దటానికి అవసరమైన నిదులు మంజూరు. అదేవిధంగా గోదావరినది వంతెన వరకు కూచ్‌రాజ్‌పల్లి నుండి బైపాస్ రోడ్డు నిర్మాణం. మంథనిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, నర్సింగ్ కళాశాల, పీజీ కళశాల ఏర్పాటు, భూపాలపల్లి జిల్లా పరిధిలోని మంథని నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు, గోదావరి నదిపైన లిఫ్టులు ఏరా ్పటు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూరి చేయటం లాంటి అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కానున్నాయి. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరగని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వంలో చకచక జరిగిపోతుండటంతో నియోజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

**రుద్రంగి, మార్చి 16, ప్రభాతవార్త:** రుద్రంగి మండల కేంద్రంలో ఎంపిపి గంగం స్వరూప మహేష్ అధ్యక్షతన శనివారం నాడు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు హాజరై మండలంలోని ఆయా గ్రామాల సమస్యలు, పరిష్కారాలు వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెద్దుల బండిలా ఉంటే పరిపాలన సక్రమంగా ఉంటుందని ఎంపిడీవో నటరాజ్ అన్నారు. మండలంలో ఏమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తామని జడ్పీటీసి గట్ల మీనయ్య అధికారులకు సూచించారు. తాగునీటి సమస్య ఏమైన ఉంటే సత్వరమే రిష్కరించాలని, రానుంది వేసవి కాలమని, ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకునే భాద్యత అధికారులపై ఉందని ఎంపిపి గంగం స్వరూప మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఎంఆర్వో శ్రీలత, వైస్ ఎంపిపి పిసరి భూమాయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# భారీగా నగదు పట్టివేత

మొదటి పేజి తురువాయి..



దాదాపు 8 గంటల శ్రమించి హోటల్‌లోని అన్నిచోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సెల్లార్లో గల అకౌంట్స్ ఆఫీస్ రూమ్ నందు రూ.6,67,32,050 నగదును గుర్తించినట్లు కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. ఇట్టి నగదుకు సంబంధించి ప్రతిమ హోటల్‌కు చెందిన జనరల్ మేనేజర్ పి.రాఘవేంద్రబాబును వివరణ కోరగా సరైన సమాధానం చెప్పనందున, పట్టుబడిన నగదును పంచుల సమక్షంలో వీడియో చిత్రీకరణలో పంచనామా నిర్వహించి, తదుపరి ప్రక్రియ కొరకు ఐటీ అధికారులకు సమాచారం అందించి, అట్టి నగదును ఐటీ అధికారులకు అప్పగించినట్లు టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు.

# పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

మొదటి పేజి తురువాయి..



పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతోపాటు పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి, రికార్డులను, సిసి కెమరాల పని తీరును, పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణకు తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి రమేష్, సిఐ అజయ్ బాబు, ఎస్ఐలు వెంకట్, సతీష్ తదితరులున్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మొదటి పేజి తురువాయి..

శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి అమర్ నగర్‌లోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్, పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించడం కోసం ఉపాధ్యాయులు నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి 5 అంశాలలో పని చేస్తే విద్యార్థి భవిష్యత్‌కు మంచి బాటలు వేయగలుగుతామని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు ముందస్తుగా తప్పనిసరిగా విద్యార్థులను పాఠశాలలకు పంపాలని, వంద శాతం విద్యార్థులు హాజరు ఉండేలా చూడాలని కలెక్టర్ కోరారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాలను సందర్శించిన కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. మార్చి 18 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, అందుబాటులో ఉన్న రెండు రోజులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓల్డ్ ప్రశ్నా పత్రాలను పరిశీలించి, ముఖ్యమైన పాఠ్యాంశాలను పునరావృతం చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూలత, ఎంఈఓ సురేందర్ కుమార్, ప్రత్యేక అధికారి వై.తిరుపతి రావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# కొడిమ్యాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**కొడిమ్యాల,ప్రభాతవార్త :**
వివేకానంద డిగ్రీ,పిజి కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్ల ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల కేంద్రంలో వారం రోజులు ప్రత్యేక శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొడిమ్యాల ఎంపిడివో స్వరూప మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్నారని కొనియాడారు. ఈ శిబిరంలో భాగంగా వారం రోజుల పాటు వివిధ నిర్మాణాత్మక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరాలు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ శిబిరం ప్రారంభ కార్యక్రమం సభాధ్యక్షులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ గోపి కృష్ణ మాట్లాడుతూ వారం రోజుల శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కొడిమ్యాల, కొండాపూర్ గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ పలు సామాజిక అవగాహన ర్యాలీలను నిర్వహిస్తామన్నారు. స్వచ్ఛ భారత్, పరిసరాల పరిశుభ్రత పైన సామాజిక అవగాహన ర్యాలీని నిర్వహిస్తూ గ్రామీణులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ బాలకృష్ణారెడ్డి, గ్రామం మాజీ ఉపసర్పంచ్ జీవన్‌రెడ్డి, తిరుమలాపూర్ ఎంపిటిసి బసనవేని మహేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తిరుపతి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ గోపికృష్ణ, కె సతీష్‌కుమార్, అధ్యాపకులు బి. మహేష్, రాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. ఒకరికి తీవ్రగాయాలు..



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై హుజురాబాద్ మండలం సింగాపూర్ శివారులో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్రంగా గాయాలపాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం కేశవపట్నంకు చెందిన కెంసారపు తిరుపతి (40) గఫార్‌లు ఇద్దరు కలిసి ఓ పనికోసం టాటా ఏసి ఆటోలో హుజురాబాద్‌కు వస్తున్న సమయంలో గ్రామ శివారులో రోడ్డపై నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో తిరుపతి, గఫార్‌లు తీవ్ర గాయాలపాలుకాగా, 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే క్రమంలో తిరుపతి మృతి చెందారు. గఫార్‌కు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. సమాచారం అందుకున్న సిఐ బొల్లం రమేష్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రోడ్డుపై లారీ నిర్లక్ష్యంగా నిలపడమే ప్రమాదానికి కారణంనఅఇ మృతుని భార్య వెంకటలక్ష్మి తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. తిరుపతి దినసరి కూలీ చేసుకుంటూ జీవించేవాడని, మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

## డివైడర్‌ను ఢీకొని లారీ బోల్తా

– డ్రైవర్ మృతి, 3క్లీనర్‌కు తీవ్ర గాయాలు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
చెత్త లోడుతో వెళ్తున్న ఒక లారీ డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాజానంద్ గాంలోని చెత్త ఆధారిత విద్యుత్ ప్లాంట్‌కు వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని పట్టణంలోని ప్రధాన రహదారిపై బోల్తా పడింది. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి భర్త గాజుల రాజమల్లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ ఘటనలో డ్రైవర్ రాజన్ చనిపోగా, క్లీనర్ హితేంద్ర మున్నాలాల్ తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవర్, క్లీనర్లు ఇద్దరు మహారాష్ట్రాలోని గున్దియా జిల్లా సిర్పూర్ గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

## భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

– రిమాండ్‌కు తరలింపు

**వేములవాడ, ప్రభాతవార్త.**
భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు వేములవాడ పోలీసులు తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన వోతరికారి సాయిలు అనే వ్యక్తి 2019 సంవత్సరంలో సంజీవయ్య నగర్ సిరిసిల్ల పట్టణానికి చెందిన రెడ్డవేని గోపి తండ్రి వెంకటయ్య అనే నిందితుడు సంకేపల్లి శివారులోని 43 గుంటల భూమిని అమ్ముతానని డబ్బులు తీసుకొని 23 1/2 గుంటల భూమిని మాత్రమే సాయిలుకు రిజిస్ట్రేషన్ చేసి మిగతా 19 1/2 గుంటలు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందికి గురి చేస్తున్నాడని, అడిగితే చంపుతానని బెదిరిసుప్తన్నాడని, డబ్బులు కూడా తిరిగి ఇవ్వడం లేదని సాయిలు వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, గోపిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
ముస్తాబాద్ మండలం వెంకయ్యకుంట గ్రామానికి చెందిన కంకణాల మల్లవ్వ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డట్లు ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి తెలిపారు. మల్లవ్వ తన ఇంటికి తాళం వేసి తన కొడుకు ఇంట్లో పడుకోగా, తెలియని దొంగలు ఈ నెల 15న రాత్రి ఇంటి తాళం పగల గొట్టి ఇంట్లోకి చొరబడి బీరువా తాళం పగలగొట్టి 9 గురియల బంగారం, 20తులాల వెండి ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. మల్లవ్వ కొడుకు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించామని ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణ రావు



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓదెల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ రూ. 37,04,292 లక్షల చెక్కులను లబ్ధిదారులకు శనివారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేదింటి అమ్మాయి వివాహానికి కుటుంబ సభ్యులు తీవ్రంగా శ్రమిస్తారని, వారిని బాసటగా ఉండటానికి ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో గృహజ్యోతి పథకంలో భాగంగా అర్హులు మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను వినియోగించుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో ఓదెల మండలానికి తగినన్ని నిధులు మంజూరు చేయించి అభివృద్ధి దిశగా తీసుకెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జి. తిరుపతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, ఎంపిటిసిలు గోపు లావణ్య, నారాయణ రెడ్డి, బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, తిప్పారపు శారద సంపత్, మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఓటరు చైతన్య ర్యాలీ



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
ఓటరు చైతన్యంలో భాగంగా గొల్లపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఓటు విలువలను తెలుపుతూ మానవ హారం ఏర్పాటు చేసి తదనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని ప్రజలకు ఓటు విలువను తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులకు ఎన్నికలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి క్విజ్ పోటీ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్‌కుమార్ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. నగేష్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజేశ్వరి, సంధ్యారాణి, పున్నం చందర్, అర్చన, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కవితను వెంటనే విడుదల చేయాలి

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**కొడిమ్యాల,ప్రభాతవార్త :**
తప్పుడు కేసులు బనాయించి భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు కొడిమ్యాల మండల కేంద్రంలోని ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి సర్కార్ దర్యాప్తు సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలపైన కక్షసాధింపు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంపి ఎలక్షన్స్ సమీపిస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం దిగజారుడు తనం అన్నారు. కవితపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## పేద యువతి వివాహానికి ప్రభుత్వ విప్ రూ.10 వేలు సాయం



**ధర్మపురి,ప్రభాతవార్త :**
ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద యువతి వివాహానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.10 వేలు సాయం అందించారు. కమలాపూర్ గ్రామానికి చెందిన ఒడ్డేటి మల్లేశంలక్ష్మి దంపతులు పేదరికంతో బాదపడుతుండగా తమ కుమార్తె వివాహ ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నారు. వివాహ ఖర్చుల కోసం కొంత సాయం అందించాలని లక్ష్మణ్‌కుమార్‌ను వారు కోరగా తనవంతు సాయంగా 10 వేల రూపాయలను పంపించారు. వాటిని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమలు రాజేష్, చిరుముల లక్ష్మణ్, అప్పం శ్రావణ్, తదితరులు కలిసి పెళ్లి పందిట్లో వధువు తల్లిదండ్రులకు అందించారు.

# అలరించిన అష్టావధానం



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

భారతీ సహిత్య సమితి స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని సినారే కళాభవనంలో జరుగుతున్న ఉత్సవాల్లో శని వారం అష్టావధానం అలరించింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్ష, కార్యదర్శులు కంజర్ల రామాచార్య, బట్టు హరికృష్ణలు మాట్లాడుతూ భారతీ సాహిత్య స మితి పుట్టి 50సంవత్సరాలు నిండిన సందర్భంగా మూడు రోజుల పాటూ వేడుకలు నిర్వహిస్తున్నా మన్నారు. రెండవ రోజు వేడుకలో భాగంగా తెలుగు సాహిత్యంలో అత్యంత ఉన్నతమైన అష్టావధాన ప్ర క్రియను ఏర్పాటు చేశామన్నారు. విశ్రాంత ఉపన్యాసకులు డాక్టర్ గండ్ర లక్ష్మణరావు చేసిన అష్టావధానం సాహితీ ప్రియులను రంజింపజేసింది. అనంతరం భారతీ సాహిత్య సమితి ప్రతి ఏడు అందించే స్వర్గీయ డాక్టర్ అందె వెంకటరాజం స్మారక పురస్కారాన్ని లక్ష్మణరావుకు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అందె రాజేంద్ర, భూమేశ్వర్, శివప్రసాద్, ప్రకాష్, భూమయ్య, శ్రీహరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



రాయకల్, మేడిపల్లి, కథలాపూర్

# బెల్ట్ షాప్‌లు మూసివేయాలంటూ ఎంపిటీసీల నిరసన

## మండల సర్వసభ్య సమావేశంలో నేల మీద కూర్చొని ఆవేదన

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో శనివారం రోజున జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపిటీసీలు నేల మీద కూర్చొని మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న బెల్ట్‌షాప్‌లను వెంటనే మూసివేయాలంటూ ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు. ఇందులో మహిళా ఎంపిటీసీలు సైతం నేలమీద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన సర్వసభ్య సమావేశాల్లో సైతం బెల్ట్ షాపులను మూసివేయాలంటూ తీర్మాణం చేసినప్పటికి నేటి వరకు కూడా అమలు కావడం లేదని, ఇక రోడ్డు పక్కన వైన్ షాపుల అనుమతులు ఇవ్వవద్దని, మోడల్ స్కూల్ సమీపంలో కూడా ఇటీవల వెలసిన కొత్త వైన్ షాప్‌కు అనుమతి ఎలా ఇచ్చారంటూ ధ్వజమెత్తారు. బెల్ట్ షాపులను ఎన్ని రోజుల్లో మూసి వేయిస్తారో తమకు కచ్చితంగా చెప్పాలని ఎంపిటీసీలు భీష్మించారు. తమ శాఖ ఉన్నత అధికారులకు బెల్ట్ షాప్‌ల మూసివేత గురించి సమాచారం ఇస్తామని త్వరలోనే మీకు పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలపడంతో ఎంపిటీసీలు శాంతించారు. ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, ఇరిగేషన్, మిషన్ భగీరథ, పంచాయితీరాజ్ శాఖలపై ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన పలు సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించారు. పార్టీ కార్యకర్తలకే అభివృద్ధి పనులను అప్పగించడం, పార్టీ నాయకుల ఇండ్ల ముందు సీసీ రోడ్డు వేయించుకుంటున్న వైనంపై ఎంపిటీసీలు అసహనం వ్యక్తం చేశారు. 11గంటలకు జరగాల్సిన సర్వసభ్య సమావేశం గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. స్పెషల్ ఆఫీసర్లు పూర్తి స్థాయిలో హాజరు కాలేదు. ఎంపిటీసీలు కూడా ఏడుగురు మాత్రమే హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ బాసం మధుసూదన్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఎంపిటీసీలు మిట్టపల్లి మల్లేశం, కొత్తూరి సంధ్య, మంకు స్వప్న, మెడబోయిన తిరుపతి, ఏలేటి రవీందర్‌రెడ్డి, పెసరి జమున, అందె స్వప్న, కోఆప్షన్ ఎండీ మక్బుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నిధుల మంజూరీ ప్రొసిడింగ్స్ అందజేత



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వర ఆలయం అనుబంధ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, టీటీడీ కళ్యాణ మండపం అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు కృషితో రూ. 70లక్షల యాభై వేల మంజూరీ చేశారు. అట్టి మంజూరీ పత్రాలను జువ్వాడి కృష్ణారావుల సూచనల మేరకు ప్రొసిడింగ్ పత్రాలను ఆలయ అర్చకులు బీర్నంది భానుమూర్తికి ఆలయ ప్రాంగణంలో అందజేశారు. అలాగే షాదీఖానా కోసం మంజూరైన రూ. 38లక్షల మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ , మండలాధ్యక్షుడు కొంతం రాజం, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, మున్సిపల్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, ఆడెపు కమలమధు, సంగ మాలతీలింగం, నాయకులు పుప్పాల ప్రభాకర్, మేకల నర్సయ్య, దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, చిట్టిమిల్ల రంజిత్, దివాకర్, భూమయ్య, కృష్ణప్రసాద్, కరుణాకర్, ప్రతాప్, వెంకటస్వామి, దశరథం, భూమానందం, మధు, విజయ్‌కుమార్, ప్రసాద్, ఎల్లాగౌడ్, రాజం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం



కోరుట్ల, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్‌లు అన్నారు. కవిత అరెస్ట్‌కు నిరసనగా జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రేరేపిత కేసులపై సుప్రీంకోర్టులో కేసులు విచారణలో ఉండగానే ఈడీ అధికారులు కుట్రపూరితంగా అరెస్ట్ చేయడం కోచనీయమన్నారు.కిప్పుడు ఎండగడుతున్న మహిళా నాయకు రాలిని అ క్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీ వ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఆయా వార్డుల కౌన్సిలర్ యాటం పద్మ, బలిజ పద్మ, బద్ది సుజాతమురళి, మోర్తాడ్ లక్ష్మీనారా యణలతో పాటూ కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో...

కథలాపూర్ : శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జడ్పీటీసీ నాగం భూమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో బందుకు పిలుపినివ్వగా శాంతియుతంగా దుకాణాలు బంద్ చేయించి నిరసన వ్యక్తం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, గుండారపు సౌజన్యగంగాధర్, వైస్ చైర్మెన్ నాంపెల్లి లింబాద్రి, సోమదేవేందర్, గండ్ర కిరణ్‌రావు, ఎంపీటీసీ దొప్పల హైమవతిజలేందర్, రఫీ, ప్రతాప్‌రెడ్డి, శంకర్, మహేందర్, రాజేష్, ముజీద్, గంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, నర్సయ్య, దశగౌడ్, జలేందర్, గంగారెడ్డి, శేఖర్, జానీ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం




మెటుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:- వందరోజుల ప్రజా ప్రభుత్వ ప్రస్థానంలో భాగంగా తెలంగాణ మణిహారం లాంటి సకల జనహిత సంక్షేమం కోసం వివిధ కులాల అభివృద్ధి ధ్యేయంగా కార్పొరేషన్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షనీయమని పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమండ్లు యాదవ్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్ గారి ఆదేశాల మేరకు శనివారం మెట్పల్లిలోని పట్టణ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రైతుల పట్ల రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతగా రాష్ట్రంలో సబ్బండ వర్గాల జనహితం కోసం సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కార్పొరేషన్ల ఏర్పాటుకు కృతజ్ఞతగా వారిద్దరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో కృషి చేస్తున్నారని, ఈ బీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ఆయనలోని పరిపూర్ణ నాయకత్వ లక్షణానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పట్టణ వార్డు కౌన్సిలర్ యామరాజయ్య, న్యాయవాది సురభి అశోక్, పెంట ప్రణయ్, కంతి హరికుమార్, ఎల్లేష్, తోట భీమయ్య, సింగని మారుతి, చిదుగు కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీలు

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని ధర్మారం,మాదపూర్,నాగులపేట గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి నాగమణి ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ దుకాణాల్లో స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి వివరాలను నమోదు చేయాలని ఎరువుల లైసెన్స్ కాఫీలను దుకాణాలలో అమర్చాలని ఎరువులకు సంబందించిన క్రయవిక్రయలను రిజిష్టర్లో నమోదు చేయాలని సూచించారు.అమ్మకాలను ఈపాస్ బయోమెట్రిక్‌తోనే విక్రయాలు చేపట్టాలన్నారు.

# మాస్ట్రో కళాశాల వీడ్కోలు వేడుకలు



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క ళాశాల కరస్పా ండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ విద్యను అర్థించే వాడు విద్యార్థి విద్య పట్ల వినయం వస్తుందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ విద్య విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పి జీవితాన్ని సరైన మార్గంలో నడిపేదిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు తుమ్మనపల్లి సత్యనారాయణ, చౌకి రమేష్, ఎం.ఎ.బారీ, దీపక్, బండి మహదేవ్, కుడేల రాజేంద్రప్రసాదులు పాల్గొన్నారు.

# గోపు రాధ మృతి పట్ల నివాళులు



కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని అంబారి పేట్ గ్రామ మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్ సతీమణి గోపు రాధ ఇటీవల మృతి చెందింది. ఆమె చిత్రపటానికి జగిత్యాల జిల్లా జడ్పీచైర్మెన్ దావ వసంత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, గుండారపు సౌజన్యగంగాధర్, ఎంపీటీసీ వేముల గంగరాజం, చీటి విద్యాసాగర్‌రావు, పులి గోపి, కరిపె సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శనివారం కొబ్బరి కొట్టి భూమి పూజ చేసిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ 12.50 లక్షల రూపాయలు పలు అభివృద్ధి పనులకు గ్రామానికి నిధులు మంజూరు చేయడం జరిగింది.గ్రామంలో శివాలయం దగ్గర బతుకమ్మ మెట్లు,గ్రామ పంచాయతీ వద్ద ఐమాక్స్ లైట్లు,గ్రామంలో పలు వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఎల్లయ్య,బిజెపి మండల అధ్యక్షులు రవీంధర్‌రెడ్డి,బిజెపి నాయకులు బుచ్చి రాములు, నాగరాజు, శేఖర్,మహేష్,సత్తిరెడ్డి,సాయి,కిరణ్,వినోద్,పలు పార్టీల కుల సంఘాల నాయకులు తిరుపతిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మల్లయ్య, లచ్చయ్య, మల్లారెడ్డి, రాజిరెడ్డి,గౌతంరెడ్డి,నవీన్,రమేస్‌రెడ్డి,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌ల పంపిణీ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



సోమవారం నుండి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభ మవుతుండగా రాపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు రాపల్లి మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్యామ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారనే నానుడిని విద్యార్థులు నిజం చేయాలన్నారు.బాల్య దశలోనే విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని,దృఢ సంకల్పం పట్టుదలతో విజయతీరాలను చేరే వరకు నిర్విరామ కృషి చేయాలన్నారు.క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగు ఫలితం దొరుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కూచాడి మంజులరవీంధర్‌రావు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జి.చంద్రకళ,ఉపాధ్యాయులు సిహెచ్‌పి శ్రీనివాస్,జగన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌లలో పోషణ పక్షోత్సవం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



పోషణ పక్షోత్సవాలలో భాగంగా చిల్వాకోడూర్ లక్ష్మిపూర్ గ్రామాలలో పోషణ పక్షోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు తల్లులకు వెయ్యి రోజుల అవశ్యకత గురించి వివరించారు.మొదటి 270 రోజుల గర్భిణీ దశ,సంవత్సరం,రెండవ సంవత్సరాలలో 730 రోజులు మొత్తం 1000 రోజులు గూర్చి తల్లులకు అవగాహన కల్పించారు.పోషణ పంచ సూత్రాలు హ్యాండ్ వాష్,శానిటేషన్,డయోరియా,రక్తహీనతల గురించి వివరించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన,అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత,ఎంపిటిసి గోవిందుల లావణ్య తిరుపతి,అంగన్వాడీ టీచర్‌లు విజయలక్ష్మి, నర్మద, గంగాభవాని, స్వప్న,తిరుమల, సిఎ సులోచన,ఎఎన్ఎం చిలుకమ్మ,లక్ష్మి ఆశాకార్యకర్తలు వకుల,స్వప్న,లక్ష్మి,రాధ,తల్లులు పాల్గొన్నారు.

## బారాస నాయకుల రాస్తారోకో

ధర్మపురి,ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడి అధికారులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ధర్మపురి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బారాస నాయకులు శనివారం రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకోలో పాల్గొన్న జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాజకీయ కక్షలతోనే తప్పుడు కేసులు పెడుతూ కవితను అరెస్టు చేయడం జరిగిందని ఆరోపించారు.రాస్తారోకో నిర్వహించడంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.కేంద్ర ప్రభుత్వానికి,మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్‌చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,బారాస నాయకులు ఒడ్నాల మల్లేశం,అయ్యోరి రాజేష్,మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నృసింహాలయ హుండీ ఆదాయం రూ.31.29 లక్షలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించగా రూ.31,29,424 ఆదాయం సమకూరింది.జనవరి 11, 2024 నుండి,మార్చి 16, 2024 వరకు 64 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది.అలాగే మిశ్రమ బంగారం 15 గ్రాములు,మిశ్రమ వెండి 4 కిలోల 100 గ్రాములు సమకూరాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవాదాయ శాఖ జగిత్యాల ఇన్స్పెక్టర్ రవికిషన్,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,అభివృద్ధి కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు,అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు నూతన ఉత్సవ కమిటీ నియామకం

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల కోసం నూతన ఉత్సవ కమిటీని నియమించారు. దేవాలయంలో ఈనెల 20న బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానునందున ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రతిపాదన మేరకు 13 మందితో కూడిన నూతన ఉత్సవ కమిటీని నియమిస్తున్నట్లు దేవస్థానం కమిషనర్ అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.నూతనంగా నియమించిన కమిటీ సభ్యుల్లో జక్కు రవీంధర్,ముత్తినేని మల్లేశం,బాధినేని సత్యనారాయణ, రాందేని మొగిలి,దాసరి పురుషోత్తం,ఎదులపురం మహేంధర్,రాపర్తి సాయికిరణ్,స్తంభంకాడి గణేష్,పసుపుంటి శ్రీకాంత్,మాదాసు మల్లేష్,లశెట్టి సుజాత,కొమురెల్లి పవన్‌కుమార్,నెదునూరి శ్రీధర్‌లుండగా,ఇట్టికమిటీ ఈనెల 19 నుండి ఏప్రిల్ 5 వరకు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండలం దేశాయపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన,పట్నాల మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.గౌడ సంఘ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ రావడం జరిగింది.ఎమ్మెల్యే ఎల్లమ్మ తల్లిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తల్లి దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.అనంతరం గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో పాటు భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,సంఘ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం

## మోడీ విజయ సంకల్పసభను విజయవంతం చేయండి




రేకులపల్లి రవీంధర్‌రెడ్డి

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా సాగుతున్న,ప్రధాని మోడీ నేతృత్వంలో జగిత్యాలలో ఈనెల 18న సోమవారం జరిగే ప్రధాని నరేంద్రమోడీ విజయ సంకల్ప సభ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు రేకులపల్లి రవీంధర్‌రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని ప్రతి గ్రామం నుండి 20 మంది కార్యకర్తలకు తగ్గకుండా తరలివెళ్లోలని కోరుతూ ఈరోజు జరిగిన సన్నాహక సమావేశంలో కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండిసంజయ్‌కుమార్ మండలానికి 96 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యాక్షులు నాంపల్లి రాజేశం,రామచంద్రారావు,శోభన్,బండారి నరేష్,మచ్చ రాజు,భూమేష్,మహేంధర్,శంకర్,మల్లేశం,మహేష్ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జీ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల సంఘాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కుల సంఘాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తాలో శనివారం గంగపుత్ర సంక్షేమ సంఘ అభివృద్ధి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.వారి వెంట ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,కాంగ్రెస్‌పార్టీ జగిత్యాల జిల్లా ఫిషర్ సెల్ అధ్యక్షుడు తోపారపు రజనీకాంత్,మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాద్యాక్షురాలు బింగి సుమ రవి,కౌన్సిలర్ పద్మ సింగారావు,మాజీ కౌన్సిలర్స్ కొంద్ర జగన్,దయాల శంకర్,కుల సంఘ సభ్యులు మత్స్యకార సంఘ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఘనంగా జయంతి నిర్వహించారు.పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి,ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ కటకం భాస్కర్,ఎల్లంకి రమేష్,పల్లెర్ల వీరేశం,రేణిగుంట రాజేశం,చిట్టిమల్ల సతీష్,,చాడ నాగరాజు,పెద్ది భూమయ్య,సుర శంకరయ్య,గురుచరణం,సంగెం పెంటయ్యలు పాల్గొన్నారు.

## గ్రంథలయం ప్రారంభం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రంలో శనివారం పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అరుణశ్రీ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా పుస్తక పఠనం అలవర్చుకోవలన్నారు. పుస్తకాలు దినపత్రికలు చదవడం వల్ల ప్రపంచంలో ఏ మూలన ఏమి జరుగుతుందో తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజా వాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

## కాన్షిరాం జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాన్షిరాం 90వ జయంతి వేడుకలను గోదావరిఖనిలోని స్ఫూర్తి భవనంలో బిఎస్పి పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు సుందిళ్ల సంతోష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం అసెంబ్లీ జనరల్ సెక్రటరీ మారవల్లి రవికుమార్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన అంబటి నరేష్, ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన నీరటి శంకర్, బిఎస్పి రామగుండం మహిళా కన్వీనర్ కల్వల శారద, సీనియర్ నాయకులు ఉప్పులేటి పర్వతాలు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కేక్ కట్ చేసి పంచారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌కు నిజమైన వారసులు, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని బహుజనుల విముక్తి మార్గమని నమ్మి ఆ బాటలో కోట్లాది మందిని నడిపించిన కార్యశీలి కాన్షిరాం అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, పాలకుర్తి మండలం ఉపాధ్యక్షులు సంజీవ్ పటేల్, చిలుక భాస్కర్, మధునయ్య, సంపత్‌కుమార్ తదితరులున్నారు.

## 15 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో మెడికల్ ఇన్వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగుల డిపెండెంట్స్ 15 మందికి కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ శనివారం అందజేశారు. ఇందులో ఒక్కరు మహిళ, 14 మంది పురుషులున్నారని తెలిపారు. వీరికి ఆర్జీ 1 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని, నూతనంగా జాయిన్ కాబోతున్న ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాలను మెరుగు పరుచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, సిఎంఓఎఐ ప్రెసిడెంట్ మల్లేష్, సీనియర్ పిఒ శ్రవణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ మల్లీశ్వరి తదితరులున్నారు.



## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




పెద్దపల్లి, ప్రభాతవార్త.

స్థానిక గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 6వ రోజు మారేడుగొండ గ్రామంలో జరిగింది. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథం అలవాటు చేసుకోవాలని, మనతోపాటు అనేక మందిని ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా తయారు చేయాలని, ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో అనేక మార్పులు తీసుకు రావచ్చని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జడ్పిహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో గల నర్సరీని సందర్శించి, మునగ, టేకు, చామంతి, ఉసిరి, జామ, దానిమ్మ, సీతఫలం మొక్కలను పరిశీలించారు. అనంతరం వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో గల పిచ్చి మొక్కలను, చెత్తను తీసివేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంఎ సమద్, అధ్యాపకులు సదానందం, ఆమని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎంకార్యాలయంలో కారుణ్య నియామకాలలో భాగంగా చనిపోయిన, మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన 10 మంది మాజీ ఉద్యోగుల వారసులకు జిఎం ఎల్వి.సూర్యనారాయణ నియామక పత్రాలను శనివారం అందజేశారు. వీరికి ఆర్జీ 2 ఏరియాలోనే పోస్టింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరు కాకుండా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, పర్సనల్ మెనేజర్ అనిల్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్ తదితరులున్నారు.

## అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్డులో నూతన బిటి డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కోసం ప్యాకేజీ నెంబర్ 01 టియుఎఫ్ఐడిసి 2 కోట్ల రూపాయల నిధులతో పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పెద్దపల్లి మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతన అంతర్గత సిసి రోడ్లు నిర్మాణం కోసం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 25లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి పౌర పఠన మందిరాన్ని ప్రారంభించారు. అదేవిధంగా పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో నూతన అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం కోసం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 5లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ అమలే ప్రధాన లక్ష్యంగా, రాష్ట్ర సమగ్రాభివృద్దే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, కౌన్సిలర్ అమ్రేష్, బూతగడ్డ సంపత్, ఎరుకల రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## సేవా కార్యక్రమాలు తృప్తినిస్తాయి

- రామగుండం సిపి శ్రీనివాస్


పాలకుర్తి, ప్రభాత వార్త:



సేవా కార్యక్రమాలు తృప్తినిస్తాయని, సమాజంలో మన గౌరవాన్ని పెంచుతాయని రామగుండం సిపి శ్రీనివాస్ అభిప్రాయబద్దారు. మండలంలోని బసంత్ నగర్ లో ఆలయ ఫౌండేషన్ శంకర్ విజన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహ్వానితులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు ఇటోదికంగా తమ వంతు తోడ్పాటునకు అందించాలని ఆయన అన్నారు. నేడు అందరిలో నేను నా కుటుంబం అనేటువంటి భావన ఏర్పడిందని, దాంతో తప్పుపట్టదాల్సి న దాంట్లో తప్పుపట్టాల్సింది లేకపోయినప్పటికి సమాజానికి కొంత ఉపయోగకరం ఉండే విధంగా మన పాత్రను పోషిస్తే మంచిదని ఆయన అభిప్రాయబద్దారు. ఆలయ ఫౌండేషన్ నరహరి నాయకత్వంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అంతకుముందు ఈ సమావేశంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ.... తానే ప్రాంతంలో గతంలో పనిచేసినప్పటి నుండి ఇక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాల పట్ల అవగాహన ఉన్నదని, వాటిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు పరికిపండ్ల రామ్, పుప్పాల దయానంద్, కన్నం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువలో అడుగంటిన నీరు... ఆందోళనలో రైతులు

మల్యాల, ప్రభాత వార్త:



వరద కాలువ ఆధారిత రైతులు కాలువలో నీరు అడుగంటి పోవడంతో ఆందోళన చెందుతున్నారు. మల్యాల మండలం నూకపల్లి వరద కాలువ ప్రాంత పరిధిలోని మల్యాల, ముత్యంపేట, నూకపల్లి, రామన్నపేట, బల్వంతపూర్, సర్వాపూర్ గ్రామ రైతులు తాము వేసిన వరి పంటలు భూగర్భ జలాలు అడుగంటిపోయి నీరందక ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి వరి పంట వేసిన రైతులు వరద కాలువ నుండి పొలాలకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామడుగు మండలం షానగర్ వద్ద వరద కాలువ గేట్లు తెరవడం వల్ల ఈ ప్రాంతంలో వరద కాలువలో నీరు అడుగంటి పోయిందని, దీని వలన కళ్ళముందే తమ పంటలు ఎండిపోయే పరిస్థితికి దాపురించిందని వారు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మల్యాల రెడ్డి ఐక్యవేదిక సంఘం నాయకులు నేరెళ్ళ భూమారెడ్డి ఆధ్వర్యంలో పలువురు రైతులు వరద కాలువ వద్దకు వచ్చి పరిస్థితిని చూసి తమ పొలాలు పొట్ట దశకు వచ్చి ఎండిపోయే దుస్థితి జరుగుతుందని, దీని వల్ల తాము తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అధికారులు వెంటనే వరద కాలువకు నీటిని విడుదల చేయాలని, లేనియెడల తాము ధర్నాలు చేస్తామని పేర్కొన్నారు.

# కేటిఆర్ ఇలాకలో కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని బిఅర్ఎస్ కౌన్సిలర్లు శనివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాజి మంత్రి కేటిఆర్ ఇలాకలో ముగ్గురు కౌన్సిలర్లు రవి, జాగిశైలు, క్యుడికాల రవి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరళ్ల శ్రీకాంత్ రాజీనామ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో తమకు సహకారం అందలేదని అన్నారు. వార్డు కౌన్సిలర్లుగా ఇండిపెండెంట్లుగా గెలిచి పార్టీలో కి వచ్చిన అభివృద్ధి జరగలేదని అరోపించారు. ముగ్గురు కౌన్సిలర్లతో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగింలింది. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిండెంట్, మాజి మున్సిపాల్ మంత్రి స్థానిక ఎమ్మెల్యే ఇలాకలో ఇల జరగడంతో పార్టీకి పెద్ద నష్టం జరిగిందని అనుకుంటున్నారు.

# టెక్స్‌టైల్ పార్కుకు ప్రభుత్వ అర్డులు అందించాలి

టెక్స్‌టైల్స్ పార్కు అసోసియెషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

టెక్‌టైల్స్ పార్కులో ప్రభుత్వ అర్డర్లు అందించి పార్కు అభివృద్ధికి సహకరించాలని పార్కు అసోసియోషన్ అధ్యక్షుడు అనిల్ అన్నారు. శనివారం పార్కు అడ్మిన్ బిల్లిడింగ్‌లో అర్‌విఎం అర్డర్ ఉత్తత్పి పురోగతిపై చేనేత జౌళి శాఖ సంచాలకులు అలుగు వర్షిణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్కు అధ్యక్షుడు అనిల్ జౌళి శాఖ సంచాలకులకు పుష్పగుచ్చాం అందజేసి అనంతరం మాట్లాడుతూ పార్కులో ప్రభుత్వ అర్డర్లతో ఉపాధి అవకాశాలు కల్పించాలని కొరారు. పార్కులో కార్మికుల సమస్య లేకుండా బస్సులతో కార్మికులను తరలించాలని అధికారులకు అదేశించారు. ఈ కార్యక్రమంలో అంకారపు కిరణ్, డిడి అశోక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మనగర్‌లో పోషణ అబియాన్ ర్యాలీ

తిమ్మాపూర్, ప్రబాత వార్త్:

మండల కేంద్రంలోని మహాత్మనగర్ గ్రామంలో పోషణ పక్షోత్సవం కార్యక్రమం నిర్వహాంచారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసీడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత హాజరైమాట్లాడుతూ ,తల్లులకు సమతుల్య ఆహారం, మొదటి వేయి రోజులు ఇన్ఫంట్, యంగ్ చైల్డ్ ఫీడింగ్ ప్రాక్టిసెస్, పూర్వ ప్రాథమిక విద్య.. అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పోషణ అబియాన్ పై వాగేశ్వరీ కళాశాల విద్యార్దులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ,సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్ కవిత, పద్మా, అంబికా, ఎయన్‌య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# త్రాగు నీటి సమస్య పరిష్కరించేందుకు కృషి

-వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య



రుద్రంగి, మార్చి 16, ప్రభాతవార్త:-

రుద్రంగి మండలం మానాల గ్రామంలో త్రాగు నీటి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య అన్నారు. రుద్రంగి మండలంలోని మానాల గ్రామంలో పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో ఎస్డీఎఫ్ ద్వారా 5 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా వైప్ ఎంపీపీ పీసరి భూమయ్య, నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానాల గ్రామంలో నీటి ఇబ్బంది గుర్తించి పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చయడంతో పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాబు, నాయకులు జక్కు మోహన్, వంశీ, లింగారెడ్డి, రమేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



రుద్రంగి, మార్చి 16, ప్రభాతవార్త:-

రుద్రంగి మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహింస్తున్న అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అత్యంత వేభవంగా జరిగింది. అలాగే అలయం ముందు ధ్వజస్థంభం ప్రతిష్టించారు. ప్రతిష్ట మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమనికి ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మాధవానంద సరస్వతి స్వామి వారి ఆశిస్సులు తీసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, భగవంతుడి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 18వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన ఓసిపి I

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 13 ఏరియాలోని ఓసిపి 1 ఉపరితగల గనిలో శుక్రవారం నిర్వహించిన ప్రొడక్షన్ డేలో భాగంగా 20.5 షావెల్ పని గంటలతో రోజూ వారి ఉత్పత్తికి 5000 టన్నులు అదనంగా మొత్తం 18వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణతోపాటు ఉద్యోగులు, సూపర్ వైజర్లకు, అధికారులకు సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం శుభాభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా హాజరైన చైర్మన్ ప్రతి ఉద్యోగితో ప్రత్యేకంగా మాట్లాడి వారిని అభినందిస్తూ, ప్రోత్సహించడంతో ఉద్యోగులంతా సంతోషం వ్యక్తం చేశారు. కార్పొరేట్ జీఎం ఆర్అండ్‌డి ఎస్టేట్స్ ఎస్‌డిఎం. సుభానీ, ఎస్ఓటూ డైరెక్టర్ ఆపరేషన్స్ డి.లలిత్ కుమార్, ఇన్‌ఛార్జి జీఎం ఎన్.రాధాకృష్ణ, డిజిఎం ఐఇడి కె.చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాస్, మెనేజర్ ఉదయ్ హరిజన్, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, డివైపిఎం గుర్రం శ్రీహరి, గుర్తింపు సంఘం ప్రతినిధి ఎ సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

# ఎమ్మెల్సి కవితను వెంటనే విడుదల చేయాలి

- పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి

- మోది దిష్టి బోమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజలల్లో బిఆర్ఎస్‌పై అభిమానం తోలగించాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అరెస్టులతో భయ బ్రతులకు గురి చేస్తున్నారని అరోపించారు. శనివారం అంబెద్కర్ చౌరస్తాలో మోడి దిష్టి బొమ్మను బిఅర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈడి, మోడికి వ్యతిరేకంగా నినాదలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ అక్రమ అరెస్టు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీపై దెబ్బ తీస్తే పార్టీ లేకుండా పోతుందని మోడి ఈడిలతో అరెస్టు చేయించడం జరిగిందని అన్నారు. శనివారం అదివారం సెలువు దినాలలో అరెస్టు చేయడం ప్రణాళికతో అరెస్టు చేశారని అరోపించారు. అరెస్టు వారెంట్ లేకుండానే తెలంగాణ అడపడుచు అరెస్టు చేయడం బిఆర్ఎస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖడించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ జిల్లా అధ్యక్షుడు అగయ్య, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, గూడురి ప్రవిణ్, పూర్ణచందర్, పడిగేల మానస, జిందం కళ, సంతోష్ గౌడ్ నాయకులు తదితరుల పాల్గోన్నారు.

# కామర్స్ మీట్ లో విజేతలుగా వికాస్ డిగ్రీ కాలేజి విద్యార్థులు




సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం అధ్వర్యంలో నిర్వహించిన కామర్స్ మీట్ (వికల్‌పా 2024) లో పట్టణంలోని వికాస్ డిగ్రీ కాలేజి విద్యార్థులు ప్రథమ ద్వితియ బహుమతులు గెలుపొందిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం శనివారం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటిలో నిర్వహించిన కామర్స్ మీట్‌కు వివిధ కళాశాలల నుండి 800 వరకు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని అన్నారు. వికాస్ డిగ్రీ కాలేజి నుండి 53 మంది విద్యార్యులు పాల్గొన్న విద్య, సంతోష్, సాయిగణేష్, పల్లవిలకు రెండు విభాగాలలో ప్రథమ, ద్వితియ బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ జగన్ గౌడ్ అధ్యపక బృందం పాల్గొన్నారు.

# అగ్గి వెగులు పై రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి వాణి**

**ఇబ్రహీంపట్నం, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో వరి పంటల్లో అగ్గి తెగులు విస్తరించే అవకాశం ఉందని రైతులు ముందస్తు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వాణి తెలిపారు. మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలో శనివారం వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అగ్గి తెగులు వరి పంటపై విస్తరిచడం పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకొని వాటికి సరి అయిన మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. మొదటి ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు వాస్తయని అవి మధ్యలో ఉబ్బుగా చివర్లో సన్నగా ఉంటాయని వివరించారు. ఈ తెగులు నివారణకు ట్రైసైక్లోజీల్ను ఎక్కువగా వాడుతున్నారు. అయితే ఒకే శిలీంధ్ర నాశినిని అదే పొలంలో కొన్నేళ్ళ పాటు వాడటం వల్ల తెగులును కలగజేసే శిలీంధ్రం దానని తట్టుకునే శక్తిని సంతరించుకుంటుందాని వివరించారు. అందుకు తెగుళ్ళ నివారణకు ఉపయోగించే మందులను మార్చి మార్చి వాడాలని సూచించారు. ప్రస్తుతం అగ్గి తెగులు ఆకుమచ్చ దశలోనే ఎక్కువ నష్టాన్ని కలగజేస్తుందని అన్నారు. ఈ దశలో నివారించకపోతే తర్వాత దశలో మెడ విరుపు ఆశించి కంకులు విరిగిపోయి తాలు గింజలు ఏర్పడి అధిక నష్టాన్ని కలగజేస్తుందని తెలిపారు.



ప్రస్తుతం పొట్ట దశలో ఉన్న వరి పైర్లలో అగ్గి తెగులు గమనించినట్లైతే ఆఖరిదఫా నత్రజని ఎరువును కొన్ని రోజులు ఆపాలి. అలాగే మొక్కల్లో రోగ నిరోదధక శక్తిని పెంపొందించడానికి పోటాష్ ఎరువును మ్యూరెట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఎకరానికి 10 కిలోలు ఆఖరి దఫాగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవళిక, రైతులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పరిశీలన పక్కాగా చేయాలి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల దృష్ట్యా జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అడిషనల్ కలెక్టర్ గార్ల ఆదేశాల మేరకు గొల్లపల్లి తహశీల్దార్ ఆఫీసులో బిఎల్వో,ఎలక్షన్ స్టాఫ్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని తహశీల్దార్ జమీర్ బిఎల్వోలను ఆదేశించారు.శనివారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్వోలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఓటరు జాబితా పరిశీలనలో భాగంగా బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి జాబితా ప్రకారం అన్ని సక్రమంగానే ఉన్నాయా లేదా చనిపోయిన వారి పేర్లు,వలస వెళ్లిన వారిపేర్లు,డబుల్ ఓటర్లు తొలగించడంతో పాటుకొత్తగా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించాలని ఆయన సూచించారు.85 సంవత్సరాలు దాటిన వ్యక్తులు లేదా వికలాంగులు,పోలింగ్ కేంద్రం వద్దకు రాలేని వారికి ఫార్మ్ 12డి అప్లై చేపించాలని వారికి తెలిపారు.అలాగే గ్రామంలో ఉన్నవారి ఓట్లు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని గ్రామంలో ఉంటూ 18 సంవత్సరాలుపైబడిన వారికి ఓటు హక్కు లేని వారికి కొత్త ఓటు హక్కు కల్పించాలని బిఎల్వోలకు



తెలిపారు.కొత్త ఓట్ల నమోదులో,తొలగింపులో ఖచ్చితమైన ఆధారాలు ఉంటేనే బిఎల్వోలుమార్పులు చేర్పులు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాంరెడ్డి,ఎంపివో సురేష్‌రెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ వినోద్‌కుమార్, మండల పరిషత్ సూపరిండెంట్ రవీంధర్‌రావు, బిఎల్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 35 ఎంఎల్‌డి రాపిడ్ గ్రావిటి పిల్టర్ ప్లాంట్‌కు భూమి పూజ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియా గోదావరిఖని, జిడికె 1, 3వ ఇంక్లయిన్ ఫ్యాన్ హౌస్ సమీపంలో 35 ఎంఎల్‌డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం శనివారం సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ ్స అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్ హాజరై కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సింగరేణి క్వార్టర్లకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు ఖర్చుకు వెనుకాడకుండా 18 కోట్ల రూపాయలతో ఈ ప్లాంట్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ జిఎం సూర్యనారాయణ, ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిఎంఓఐఎ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, బొంతల రాజేష్, దాతు శ్రీనివాస్, సిఎంఓఐఎ ప్రెసిడెంట్ మల్లేష్ తదితరులున్నారు.



# విధేయతకే పెద్దపీట

**- మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా రమ సురేష్‌రెడ్డి ఖరారు**

**- రేపు జరుగనున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక**

**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి విధేయతగా ఉంటూ పార్టీ అభివృద్ధికి దోహదపడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో నాయకుని వెన్నంటే ఉండి మనోధైర్యం కల్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కాంగ్రెస్ పార్టీ టికెట్‌పైన విజయం సాధించిన కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి ని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పార్టీ అధిష్టానం దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ కౌన్సిలర్‌గా ఎన్నికైన రమ సురేష్‌రెడ్డి కుటుంబ నేపథ్యం కూడ కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. మంత్రి శ్రీధర్‌బాబు తండ్రి దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు రమ సురేష్‌రెడ్డి బాబాయ్ ముస్కుల నారాయణరెడ్డి అత్యంత సన్నిహితంగా ఉండేవ్యక్తి కాంగ్రెస్ కుటుంబంగా ఉన్న ముస్కుల నారాయణరెడ్డి ఆనాటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ కోసం ప్రాణాలను త్యాగం చేయాల్సి వచ్చింది. ఆనాటి నుండి నేటి వరకు ఆకుటుంబం శ్రీపాదరావు కుటుంబంతో అనుబంధం ఉంది. నారాయణ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పరంగా ఏనాడు పదవి ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం అనుకోని విధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రూపంలో అవకాశం రావటంతో నారాయణరెడ్డి అన్న కూతురు పెండ్రి రమ సురేష్‌రెడ్డి కాంగ్రెస్ కౌన్సిలర్‌గా ఉండటంతో అమెకు కాంగ్రెస్ అధిష్టానం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న పుట్ట శైలజను అదేపార్టీకి చెందిన కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి అవిశ్వాసం ద్వార ఆమెను పదవినుండి తొలగించారు. రేపు జరుగనున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికలో క్యాంపులో ఉన్న 9మంది కౌన్సిలర్లు నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ఓటు వేసి మున్సిపల్ చైర్‌పర్సన్‌ను ఎన్నుకుంటారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా ఆర్టీవో హనుమ నాయక్ వ్యవహరించనున్నారు.



**అవిశ్వాసం నుండి చైర్‌పర్సన్ ఎన్నిక వరకు చక్రం తిప్పిన ఇనుముల...** మంథని మున్సిపల్ చైర్‌పర ్సన్ పుట్ట శైలజపైన అవిశ్వాసం తీర్మాణం పెట్టడానికి అదేవిధంగా తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికఅయ్యే వరకు అన్ని తానై నడిపించి చక్రం తిప్పిన మంథని మాజీ ఉపసర్పంచ్ డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్ పాత్ర చాలా కీలకంగా ఉంది. మంథని మున్సిపల్ కేవలం 2 మాత్రమే కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉండగా మిగిలిన 11 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కీలకమైన మంత్రి పదవుల్లో ఉండటంతో ఇనుముల సతీష్ తనదైన శైలీలో బిఆర్ఎస్ పార్టీలోని నుండి 7గురు కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకరావటంలో కీలక భూమిక పోషించటంతో పాటు వారితో ఫిబ్రవరి 1న జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస నోటిసు ఇప్పించి క్యాంపుకు తరలించారు. దాదాపు 12రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో కౌన్సిలర్లతో క్యాంపు నిర్వహించి ఫిబ్రవరి 16న అవిశ్వాస సమావేశంలో ఆనాటి చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌ను తొలగించారు. తరువాత చైర్‌పర్సన్ ఎన్నికను త్వరిత గతిన ఎంపి ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు చైర్‌పర్సన్ ఎన్నిక తేడి ప్రకటించే విధంగా న్యాయ సలహాలతో పాటు తనదైన ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యారు. దీనితో పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ రాకముందే మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక తేదీని ప్రకటించే విధంగా చూశాడు. దీనితో రేపు మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరుగనుండటంతో మున్సిపల్ పైన తిరిగి కాంగ్రెస్ జెండా ఎగురనున్నది.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే గ్రామాల దిగ్బంధం





**- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**- డీఎస్పీ నాగేంద్ర చారి**

**చందుర్తి, ప్రభాతవార్త** శాంతి భద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ కాంట్రాక్ట్ (గ్రామాల దిగ్భంధం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి, ప్రజలలో భద్రతా భావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకొనే అవకాశం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో, కాలనీల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా... అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామాలుగా చేయాలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యంతోనే ఈ యొక్కకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలాలచే విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇటీవల కాలంలో రామన్నపేట గ్రామంలో అడవీ జంతువుల వేట కోసం విద్యుత్ వైర్లు పెడుతున్నారని, ఇలాంటి పనులు చేయవద్దని అన్నారు. గత రెండు నెలల క్రితం విద్యుత్ షాక్‌తో రైతు గాయపడటం జరిగిందని అన్నారు. విద్యుత్ షాక్‌లు పెడితే జైలుకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 28 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి పత్రాలు లేని 18 వాహనాలకు జరిమానాలు విధించి సీజ్ చేశారు. సంబంధించిన వాహనదారులకు సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకు వెళ్లవచ్చని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్‌సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని, లేదా డయల్ 100కు కాల్ చేసినచో వెంటనే చర్యలు చేపడుతామని అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సిసి కెమరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో, నేరాల నియంత్రణలో సిసి కెమరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు శ్రీకాంత్, అశోక్, పృథ్వీధర్, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ధర్నా

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వల్ల నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసి, కరీంనగర్–వరంగల్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమంగా ఈడి పోలీసులు అరెస్టు చేసిన ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలన్నారు. కక్షపూరితంగా ఒక మహిళా ప్రజాప్రతినిది అని కూడా చూడకుండా రాత్రి వేళలో అరెస్టు చేసి, అదుపులోకి తీసుకోవడం అత్యంత దారుణమన్నారు. బిఆర్ఎస్ పార్టీని అప్రతిష్టపాలు చేసి, పార్లమెంట్ ఎన్నికలలో లబ్ది పొందాలనే ఉద్దేశంతో బిజెపి, కేంద్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. లిక్కర్ మనీలాండరింగ్ కేసులో కవితకు సంబంధంలేదని గతంలోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని మరిచి మళ్లీ కొందరిని అప్రూవర్‌గా మార్చి తప్పుడు సమాచారంతో బలవంతంగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత ్వం ఎన్ని కుట్రలు చేసిన బిఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికలలో ఎవరు ఎదుర్కోలేరని ప్రజలలో బిఆర్ఎస్ పార్టీకి ఎనలేని ఆదరణ ఉన్నదని, కుట్రలు, కుతంత్రాలు చేసి కవితను లిక్కర్, మనీలాండరింగ్ కేసులో ఇరికించారని వెంటనే ఆమెను విడుదల చేసి క్లీన్ చీట్ ఇవ్వాలన్నారు. ధర్నా అనంతరం పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నేతలను, ప్రజాప్రతినిధులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలిపాక శ్రీనివాస్, సంఘం ఐలయ్య, టంగుటూరి రాజ్‌కుమార్, వర్దినేని రవీందర్, సంపత్, సత్యనారయణ రావు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పలువురు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్, రజనీ ఫెర్టిలిటీ సెంటర్‌ల ఔదార్యం

**- విజయవంతమైన ఉచిత సంతాన సాఫల్య వైద్యశిబిరం**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్, రజనీ ఫెర్టిలిటీ సెంటర్, కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఐవిఎఫ్ క్యాంపుకి సంబంధించిన లక్కీ డ్రాను నిర్వహించారు. ఈ లక్కీ డ్రాకి ముఖ్యఅతిథిగా ప్రముఖ యూ ట్యూబ్ సెలబ్రిటీ మై విలేజ్ షో ఫేం గంగవ్వ హాజరై పది మంది దంపతులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. నేడు సమాజంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య సంతానలేమి అని, ఆరోగ్యకరమైన అవాట్లు, ప్రతిరోజూ కనీస వ్యాయామం చేయడం, సరైన ఆహారపు అలవాట్ల ద్వారా సంతాన సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి సంవత్సరం తన తల్లి బంగారి లక్ష్మీ జ్ఞాపకార్థంగా చేపట్టే సేవా కార్యక్రమంలో భాగంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐవిఎఫ్ వైద్యురాలు డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ.. సంతానం కలగకపోవడానికి దంపతులు ఇద్దరి ప్రమేయం ఉంటుందని, దీనికి కేవలం స్త్రీని మాత్రమే బాధ్యురాలిని చేయొద్దని, సరైన వయస్సులో పెళ్లి, సరైన వయస్సులో పిల్లల్ని కనడం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్‌లో ఎలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు ముఖ్యంగా సంతానలేమి సమస్యలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో యూ ట్యూబ్ ఫేం గంగవ్వ మాట్లాడుతూ.. పిల్లలు కాని దంపతులు ముఖ్యంగా మూఢ నమ్మకాల జోలికి పోకుండా సరైన సమయంలో వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రా చారి, జనరల్ మేనేజర్ అరవింద్‌రావు, సిబ్బంది, 200 మంది పేషెంట్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ చాటారు. కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. గణితానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, విజయాలలో కీలంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రాథమికంగా విద్యార్థులకు నిపుణుల సమక్షంలో ప్రాథమిక పరీక్ష నిర్వహించి అందులో అద్భుతంగా రాణించిన వారికి బహుమతులతో పాటు నగదు పారితోషకాలు సైతం అందజేస్తారని చెప్పారు. ఈ పరీక్షల్లో కె.హవిష్ తేజ్ 3వ తరగతి, ఎ.విహాన్ కృష్ణ 3వ తరగతి, జి.జోయల్ డేవిస్ 4వ తరగతి, బి.కార్తికేయ 4వ తరగతి, సిహెచ్ దుర్గెట్టి 5వ తరగతి, శివస్మరణ్ రెడ్డి 6వ తరగతి, టి.అమిత విక్రమ్ 7వ తరగతి, ఎ.గౌతమి 7వ తరగతి, హర్ష అమిరెట్టి 8వ తరగతి, అక్షిత 9వ తరగతి, బి.ఆకృతి 9వ తరగతి, తదితరులు అత్యుత్తమ ప్రదర్శనతో బంగారు పతకాలతో పాటు ఎక్సెన్సి సర్టిఫికెట్లను గెలుపొందారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# పారమిత ఉన్నత పాఠశాలలో వికసిత వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో వికసిత రెండు రోజుల వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శనివారం మొదటిరోజున ఘనంగా ప్రారంభ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన మహిషాసుర మర్దని నృత్య ప్రదర్శన, రైతు సమస్యలను వివరించే నృత్య ప్రదర్శన, రామాయణ నాటక ప్రదర్శన, యోగా ప్రదర్శనల వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రస్తుత ప్రపంచానికి పోటీ పడుతూ, అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుంటూ వారిలో ఉన్న సృజనాత్మకత నైపుణ్యంతో చేసిన ప్రదర్శనలు, ధారాళంగా మాట్లాడిన వైనం, చిన్నారుల ఆత్మ స్థైర్యం అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, రితేష్ మెహత, శ్రీకర్, శ్యామ్, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు



# రాష్ట్రంలో పారదర్శకంగా కాంగ్రెస్ పాలన

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**ఆరు నెలల్లో యావర్ రోడ్డును 100 ఫీట్లుతో విస్తరిస్తాం**

**రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,రూ.100 కోట్ల నిధులు కేటాయిస్తాం**

**సిటిజన్ చార్ట్ ప్రకారం సేవలందించాలి**

**తాగునీటి సరఫరా వేళలు ప్రజలకు తెలియజేయాలి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పారదర్శకంగా కాంగ్రెస్ పాలన సాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభినందించారు.అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ 1994 ఎన్నికలకన్నా ముందు అందరినీ ఒప్పించి,ఎటువంటి పరిహారం చెల్లించకుండా పరస్పర ఒప్పందంతో 40 ఫీట్ల యావర్ రోడ్డును 60 ఫీట్లకు విస్తరించామని గుర్తు చేశారు.2014 తర్వాత 60 ఫీట్ల రోడ్డును 100 ఫీట్లు విస్తరించాలని తీర్మానం చేసినా,ప్రభుత్వం ఆమోదం తెలిపేందుకు ఏడేళ్లు నాన్చిందన్నారు.రోడ్డువిస్తరణలో చెల్లించాల్సిన పరిహారం చెల్లించకపోవడంతో విస్తరణ పనులు మూలనపడ్డాయన్నారు.రోడ్డు విస్తరణ కోసం పరస్పర ఒప్పందం ద్వారా ఒప్పించాలి లేనిపక్షంలో పరిహారం చెల్లించాలి నిధులు సమకూర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలపై ఉందన్నారు.గత ప్రభుత్వం రోడ్డువిస్తరణకు కావాల్సిన నిధులు సమకూర్చకుండ కేవలం మాటలతో కాలం వెల్లదీసిందన్నారు.దీంతో రోడ్డు విస్తరణసమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు.యావర్ రోడ్డు విస్తరణకు ఎంత మొత్తం పరిహారం చెల్లించాల్సి వస్తుందో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అంచనాలు రూపొందించాలని అన్నారు.విస్తరణకు అవసరమైతే రూ.100 కోట్లయినా కేటాయిస్తామన్నారు.నా ఎమ్మెల్సీ పదవి కాలం మరో ఏడాది ఉన్నదని,ఈ పదవి ముగిసే సరికి సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.100 కోట్లు నిధులు కేటాయింపజేస్తామన్నారు. బైపాస్‌రోడ్డు రాజీవ్‌గాంధీ విగ్రహం నుండి కరీంనగర్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ కోసం రూ.14 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు చేశామని అన్నారు.బైపాస్‌రోడ్డుతో యావర్‌రోడ్డుపై ట్రాఫిక్ తగ్గిందన్నారు.నర్సింగాపూర్ బైపాస్ రోడ్డును కూడా అభివృద్ధి చేస్తామన్నారు.ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం వరకు లింక్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు.జగిత్యాల పట్టణ మున్సిపల్ ఛైర్పర్సన్ పదవి బలహీనవర్గాలకు మహిళకు కేటాయించిన స్థానాన్ని సంవత్సర కాలం నుండి భర్తీ చేయకుండ చట్టంలో లొసుగు నెపంలో రాజ్యాంగ బద్ధంగా బలహీన వర్గాల మహిళలకు కేటాయించబడిన ఛైర్పర్సన్ పదవి స్థానాన్ని ఇతర వర్గాలకు కేటాయించి మహిళల పట్ల వివక్ష చూపారన్నారు. అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో మాత్రమే ధరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు 200 యూనిట్ల లోపు బిల్లింగ్ ఉన్నవారు ధరఖాస్తు చేసుకోనివారు,ధరఖాస్తు చేసుకోవాలని,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సిలిండర్ కోసం కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,కమిషనర్ అనిల్‌బాబు,కౌన్సిలర్లు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# ఈ కార్యదర్శి మాకొద్దంటూ బొమ్మనపల్లి ఎంపిటీసీ వినూత్న నిరసన

**- అక్రమ కట్టడాలు, నిర్మాణాలకు యథేచ్ఛగా అనుమతులంటూ ధ్వజం**



**చిగురు మామిడి, ప్రభాతవార్త :** ఈ పంచాయితీ కార్యదర్శి మాకు వద్దంటూ చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ ఎంపిటీసీ మిట్టపల్లి మల్లేశం శనివారం రోజున జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభా సాక్షిగా రెండు చేతులు జోడించి సభలో వేడుకున్నారు. వీరు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపెల్లి సత్యంతో కలిసి పంచాయితీ కార్యాలయ పనులు పరస్పర సహకారంతో చేస్తున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్ తన ఇంటి ముందు అక్రమంగా నిర్మాణం చేసుకొని మెట్లు రోడ్డు మీద పోయడం వలన వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇటీవల కాలంలో ఇదే మెట్లకు తగిలి ఒక మనిషి నిండు ప్రాణం కూడా కోల్పోవల్సి వచ్చిందని, ఇలా గ్రామంలో అక్రమ నిర్మాణాలకు యథేచ్ఛగా అనుమతులు ఇస్తున్న ఈ పంచాయితీ కార్యదర్శి మాకు వద్దు అంటూ ఆయనకు సంబంధించిన పలు రుజువు పత్రాలను ఎంపిపికి అందజేశారు. ఒక ప్రజాప్రతినిధిగా నాకు కూడా తప్పలేదని వెంటనే ఆయన మీద తగు విచారణ చేసి మా గ్రామం నుండి పంచాయితీ కార్యదర్శిగా తొలగించాలని చేతులెత్తి మొక్కిన వైనం సర్వసభ్య సమావేశంలో హాట్ టాఫిక్‌గా మారింది. ఇట్టి విషయంపై విచారణ జరిపిస్తామని ఎంపిడీఓ హామీ ఇచ్చారు.

# ఆనందానికి వన్నె తెచ్చిన అల్ఫోర్స్ సంస్కృతి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలో సంస్కృతి పేరుతో నిర్వహించిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల కరీంనగర్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, సాంప్రదాయబద్ధంగా వేదమంత్రోత్సారణల మధ్య జ్యోతిప్రజ్వలన చేసి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం ఆదర్శనమని, విద్యార్థులు సమాజంలో ప్రతి ఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటింప చేసి ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. ప్రత్యేకంగా నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో కార్యకలాపాలను కొనసాగిస్తూ అల్ఫోర్స్ విద్యార్థులకు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా అత్యాధునిక సౌకర్యాలతో విద్యనందిస్తూ సమాజానికి దిక్సూచిగా నిలవడం చాలా గొప్ప విషయమని తెలిపారు. నరేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఆయామ్ హెల్తీ యు ఆర్ జంక్ నాటిక ఆలోచింపజేసింది. అదేవిధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు పరీక్షలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు అతిథులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రజాకార్ మూవీ వీక్షించనున్న బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ నేడు(ఆదివారం) రజాకార్ సినిమాను వీక్షించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు మధ్యాహ్నం 2 గంటలకు కరీంనగర్‌లోని మమత థియేటర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి సినిమా చూడనున్నారు. అందుకోసం పార్టీ నాయకులు ఇప్పటికే థియేటర్‌లోని టిక్కెట్లను బుక్ చేసుకున్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శ్రేణులకు సినిమాను చూపించేందుకు రజాకార్ సినిమా విడుదలైన థియేటర్లన్నింట్లోని టిక్కెట్లను బుక్ చేశారు. అందులో భాగంగా మానకొండూరు, చొప్పదండి నియోజకవర్గాల చెందిన కాషాయ శ్రేణులు శివ థియేటర్‌లో, సిరిసిల్ల నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా విమల్ థియేటర్‌లో వేములవాడ నియోజకవర్గ బీజేపీ శ్రేణులు రాజరాజేశ్వర థియేటర్‌లో, హుస్నాబాద్ నియోజకవర్గ కాషాయ కార్యకర్తలు వెంకటేశ్వర థియేటర్‌లో, హుజూరాబాద్ నియోజకవర్గ నాయకులంతా అన్నపూర్ణ థియేటర్‌లో రజాకార్ సినిమాను వీక్షించనున్నారు. నాటి నిజాం ప్రభుత్వం రజాకార్లతో కలిసి హిందువులపై జరిపిన అకృత్యాలను, అఘాయిత్యాలను కళ్లకు కట్టినట్లు సినిమాలో చూపడంతో సినిమాపట్ల అంచనాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమాని చూసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు.

# హుజూరాబాద్ వార్త

## గజ్జెల కాంతంకే పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపి టికెట్ గజ్జెల కాంతంకు ఇవ్వాలని, 80లోల మంది మాదిగలు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటారని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్ అన్నారు. శనివారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచపల్లి సాగర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థిగా గజ్జెల కాంతంకే ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో 80లక్షల మంది మాదిగలు గత ప్రభుత్వం చేసిన అనిచివేతకను గమనించే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో యావత్తు మాదిగలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి ప్రభుత్వం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని ఎస్సిలకు రిజర్వ్ చేసిన నాటి నుండి నేటి వరకు మాదిగలకు అన్యాయం జరుగుతూనే ఉందని, అన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కూడా ఒకే కుటుంబానికి అవకాశాలు కల్పిస్తూ వచ్చాయన్నారు. ప్రతి విషయంలో మాదిగ జాతికి అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.

ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ స్థానాన్ని మాదిగలకే ఇవ్వాలని అది కూడా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ఎన్నో ఉద్యమాలు చేసిన తెలంగాణ ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల



కాంతంకే ఇవ్వాలని, అలా ఇస్తే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనే పెద్దపల్లిలో అత్యధిక మెజార్టీలతో గెలుస్తుందని రాష్ట్రంలోని మాదిగలందరు కాంగ్రెస్ పార్టీ పోఆనే ఉంటారని రాచపల్లి సాగర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచపల్లి నవీన్, రజనీకాంత్, అజయ్, వంశీ, అశ్విన్, అభిలాష్, మహేష్, గణేష్, తేజ, అన్వేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కులవృత్తులకు చేయూతనిస్తున్న బిజెపి ప్రభుత్వం.. ఓబిసి మోర్చా

జమ్మికుంట, ప్రభాత వార్త:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల వృత్తులకు చేయూతనిస్తుందని ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. కరీంనగర్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో శనివారం విశ్వకర్మ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ హజరయ్యారు. ఈ సమావేశంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన అన్నారు. కొన్ని పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని, మరికొన్ని పథకాలు లబ్ధిదారులకు నేరుగా కాకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు డబ్బులు అందజేసి పథకాల నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తుందని ఆయన తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు కేసీఆర్ పుణ్యమా అని లబ్ధిదారులకు అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కోశాధికారి ఇంగిలి ప్రభాకర్, ఓబిసి మండల అధ్యక్షులు ఎల్లగౌడ్, గంట సంపత్ కుమార్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, దేవులపల్లి నవీన్, మహిళలు పాల్గొన్నారు.

## టాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..ఎస్ఐ వీరభద్ర రావు

కమలాపూర్, ప్రభాత వార్త :



డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వీరభద్ర రావు హెచ్చరించారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలో ఆటో స్టాండ్ సెంటర్ లో ఎస్ఐ వీరభద్ర రావు ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలపై డ్రైవర్లకు అవగాహన కల్పించి మాట్లాడుతూ.... ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ ధరించాలని, వాహన కండీషన్‌ను రోజు పరిశీలించాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్ళకూడదని, అలా తీసుకువెళ్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అన్ని రకాల ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్సీ, ఇతర అవసరమైన పత్రాలు విధిగా చూపించాలని వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్‌క్లబ్ సభ్యులకు సన్మానం

కమలాపూర్, ప్రభాత వార్త:



ఇటీవల నూతనంగా ఎన్నుకున్నటువంటి కమలాపూర్ మండల ప్రెస్‌క్లబ్ (ఐజెయు అనుబంధం) కార్యవర్గాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రెస్‌క్లబ్ భవనంలో శుక్రవారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వెల్డి కుమార్, ఉపాధ్యక్షులు గట్టు రఘుగౌడ్, కార్యదర్శి పిల్లల రాజు, కోశాధికారి జున్ను వేణు, వేణుమాధవ్ లతో పాటు ఇతర సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలో ఎన్నికైనటువంటి కార్యవర్గంతో పాటు కార్యవర్గ సభ్యులు తమ పాత్రికేయ వృత్తిలో ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే విధంగా కృషి చేయాలని వారు కోరారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ... పాత్రికేయులపై అభిమానం ఉన్నటువంటి యువజన కాంగ్రెస్ నాయకులు సత్కారం చేయడం సంతోషకరంగా ఉందని, సత్కరించినటువంటి యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధసిరి బిక్షపతి, పుల్ల మహేందర్, పుల్ల రాజేష్, మౌటం ప్రశాంత్, పల్లపు శ్రావణ్, తాళ్ళపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో పోచమ్మ గుడి పున: నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం అర్చకులు నరసింహ చారి, సాగర్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. అంతకుముందు గుడి ఆవరణలో ప్రత్యేక పూజలు జరిగాయి. బేతిగల్ వెలమ సంఘం ఆధ్వర్యంలో గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సోమవారం నుంచి పనులు ప్రారంభం అవుతాయని, అదే విధంగా భూ లక్ష్మి, మా లక్ష్మి, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం కూడా ఏప్రిల్ చివరి వారంలో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి.. సిఐ రవి



వీణవంక, ప్రభాత వార్త:

రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని జమ్మికుంట సిఐ వరగంటి రవి అన్నారు. శనివారం మండలంలోని ఘన్ముకుల గ్రామంలో ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భద్రత దళాలు జవాన్లతో కవాతు జరిపింది. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ... ప్రజలు ఎవరి ఒత్తిడిలకు లొంగకుండా, భయభ్రాంతులకు గురికాకుండా ఓటు వినియోగించుకోవడానికి ఈ కవాత్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు. అందుకుని ప్రజలంతా ఓటును నిర్భయంగా వేసుకోవాలని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు.



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన వివిధ కులసంఘాల నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు వేల్పుల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్‌బాబు సమక్షంలో సింగాపూర్‌లో సుమారు 32మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ బాబు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయవల్సి ఉందని కార్యకర్తలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జగల అశోక్, ఎనగందుల సమ్మయ్య, అక్కపెల్లి సమ్మయ్య, కొక్కుల రాజేశం, కొక్కుల శంకరయ్య, కొక్కుల శ్రీనివాస్, జడల సుధాకర్, కంది నర్సింహారెడ్డి, కంది ప్రభాకర్‌రెడ్డి, మద్దెల బన్ని, రైతు నారాయణ, జడల సత్తయ్య, దుస్సు సతీష్, దుబాసి దేవి, స్వామి, రమేష్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## యాదవ కురుమ కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిఎం రేవంత్ రెడ్డికి జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు చెన్నవేన రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటుతో యాదవ కురుమల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు సహకరించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు రుణపడి ఉంటామని అన్నారు. గత పాలకులు యాదవ కురుమలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం యాదవ కురుమ సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## 45లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్ మేదరి బస్తీలో కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పాల్గొన్ని 45లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనుల శిలాఫలకాన్ని ప్రారంభించారు. నగర మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్మాట్లాడుతూ అవసరమున్న చోట రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు 42వ డివిజన్‌లో సిసి రోడ్డు నిమిత్తం నిధులు కేటాయించి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రజలు సిసి రోడ్డు పనులు జరిగేటప్పుడు ఇటు అధికారులకు, కాంట్రాక్టర్లకు ప్రజలు సహకరించి,ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు మహంకాళిస్వామి, పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్ఎండి.ముస్తాఫా, నాయకులు గట్ల రమేష్, దశరథం, కీర్తి నాగరాజు, రాంచందర్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

– జడ్పీటిసి నాగం కుమార్

చందుర్తి, ప్రభాతవార్త.
అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చందుర్తి జడ్పీటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలంలో లింగంపేట, కట్టలింగంపేట, మూడపల్లి, గోస్కులపల్లి తదితర గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. లింగంపేట గ్రామంలో ఎస్సీ భవనానికి రూపాయలు నాలుగు లక్షలు, సిసి రోడ్ల నిర్మాణానికి కట్ట లింగంపేట గ్రామంలో పనెద్దమ్మ ఆలయం వద్ద బోరు మోటర్‌కు, సిసి రోడ్లకు, మూడపల్లి గ్రామంలో సిసి రోడ్లకు, మహిళా సంఘ భవనానికి, గోస్కులపల్లిలో మున్నూర్ కాపు కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి నాగం కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో పెద్ద ఎత్తున మండలానికి నిధులు తీసుకు వచ్చి



గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు సంటి దాసు, వట్టిమల్ల రవి, బాణాల రవీందర్ రెడ్డి, బండారి శేకర్, అవారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలను విడుదల చేయాలని రైతుల రాస్తారోకో



చందుర్తి, ప్రభాతవార్త.
శ్రీపాద ఎల్లంపల్లి గోదావరి జలాలను విడుదల చేయాలని చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతులు వేములవాడ –కోరుట్ల ప్రధాన రహదారిపై మూడపల్లిలో శనివారం రాస్తారోకో, ధర్నా చేపట్టారు. మండు వేసవిలో గోదావరి జలాలను విడుదల చేయకపోవడంతో రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని, వెంటనే గోదావరి జలాలను విడుదల చేయాలని అన్నారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. రైతుల రాస్తారోకోతో రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ రాస్తారోకో చేస్తున్న ఆందోళన కారులను రోడ్డుపై నుంచి తొలగించారు. ఈ కార్యక్రమంలో పెరుక గంగరాజు, చింతకుంట సాగర్, కొత్త దామోదర్ రెడ్డి, మిడిదొడ్డి అంజయ్య, పెరుక రంజిత్, కొమ్మనపల్లి రాజశేఖర్, రాజు, ప్రశాంత్ రెడ్డి, పూడూరి మల్లారెడ్డి, చిట్యాల రాజు, కోలకాని శ్రీను, మామిడాల రాజు, మామిడాల శ్రీను, మెరుపుల వేణు, చిట్యాల తిరుపతి, కుంట పర్శ రాములు, బండి శ్రవణ్, లోలపు బాబు, గుర్రం రాజు, పెరుక గణేష్, జాగిరి ఎల్లయ్య, కొలకాని నాగరాజు, కోల రాజు తదితరులున్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి: సిఐ

– విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.
విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని మంథని సిఐ అన్నారు. ముత్తారం మండలంలోని పోతారం, లక్కారం, ఓడేడు, ముత్తారం ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతికి చెందిన 70 మంది విద్యార్థులకు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్‌ను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంథని సిఐ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు, ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా చదువుకున్న వాటిని పరీక్షల్లో రాస్తే ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని పెంపొందించుకోవాలి

– మండల విద్యాధికారి సురేందర్



సుల్తానాబాద్, ప్రభాతవార్త.
విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని పెంపొందించుకోవాలని సుల్తానాబాద్ మండల విద్యాధికారి సురేందర్ అన్నారు. పట్టణంలోని కేరళ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ఎంఈఓ సురేందర్ శనివారం ప్రారంభించారు. అనంతరం పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని పెంపొందించేందుకు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు.

రోబోటిక్ ఫైర్ ఎక్స్టింగిషర్, వర్టికల్ ఫార్మింగ్, గ్రీన్ హౌస్, లేజర్ సెక్యూరిటీ, దయాలసిస్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, వాటర్ లెవల్ ఇండికేటర్, చంద్రయాన్, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్, వాషింగ్ మెషిన్‌లకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించిన పలువురు విద్యార్థులను ఎంఈవో సురేందర్ అభినందించారు.

నర్సరీ నుంచి పదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిజ్జు ఎస్ నాయర్, వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్, సిఆర్పి సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికం



చందుర్తి, ప్రభాతవార్త.
ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అప్రజాస్వామికమని చందుర్తి మండల టిఆర ఎస్ నాయకులు అన్నారు. కవిత అరెస్టును నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు ప్రాంతీయ పార్టీలను అణగదొక్కాలని చూస్తున్నాయని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్ట్ చేయడం అక్రమమని, దాని ద్వారా టిఆర్ఎస్‌ను అడ్డుకోలేరని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మేడిగడ్డలో కూలిపోయిన పిల్లర్లు, ఇప్పుడు కవిత అరెస్ట్ జాతీయయ పార్టీల వ్యవహార శైలికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పని శ్రీనివాస్, చిలుక పెంటయ్య, అబ్రహాం, ఏనుగుల శ్రీనివాస్, బత్తుల కమలాకర్, లింగంపల్లి కరుణాకర్, దప్పుల అశోక్, మల్లిక్, లక్ష్మీనారాయణ, డాక్టర్ ఇస్మాయిల్, దుమ్ము అంజయ్య పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ కమిటీ ఎన్నిక



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఆదర్శ కమిటీ అధ్యక్షురాలుగా కట్ల విజయ ఎన్నికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. 14 మంది కమిటీ సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ సంఘంలో ఉండే సభ్యులు పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు కుట్టడం, మధ్యాహ్న భోజనం నిర్వహణ, ఇతరత్రా కార్యక్రమాలన్నీ ఈ కమిటీ సభ్యులు చూస్తారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. స్వయం సహాయక సంఘం మహిళలకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులి రేణుక, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, పాఠశాల సీనియర్ఉపాధ్యాయులు మల్లయ్య, అమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ బాధితునికి స్నేహితుల సహాయం

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన సంగె రమేష్ గత కొన్ని నెలల క్రితం ముత్తారం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. నిరుపేద కుటుంబానికి చెందిన సంగె రమేష్ పరిస్థితిని తెలుసుకున్న తోటి స్నేహితులు ఇనుముల సాగర్, గోష్కె లక్ష్మణ్, ఇనుముల ప్రదీప్, గోష్కె సంపత్, తగరపు వేణు, ఇనుముల నరేష్, బూడిద గట్టయ్య, సంగె శివాజీ, సంగె రామకృష్ణ, ఇనుముల స్వామి, ఇరుకురాల సతీష్ కలిసి 5500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుముల ప్రదీప్, సంగె రామకృష్ణ, ఇనుముల ప్రదీప్, తగరపు వేణు తదితరులున్నారు.

# గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం ఎంతో అవసరం



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలంలోని తారక రామాకాలనీ అంగన్‌వాడీ 5వ కేంద్రం నందు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓదెల అంగన్‌వాడీ సెంటర్ పరిధిలోని 19వ అంగన్‌వాడీ కేంద్రాల యొక్క టీచర్లు, సూపర్‌వైజర్ ఉమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్‌వైజర్ ఉమాదేవి గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులకు పోషక ఆహార విలువలను, పూర్వ ప్రాథమిక పాఠశాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. అదే విధంగా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ.... మహిళా సాధికారత యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఈ రోజుల్లో మహిళలు అనేక రంగాల్లో ముందున్నప్పటికి గాను ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని అధికమించి ముందుకు వెళ్ళే దిశగా ఉండాలని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని, సఖి, అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 1098, 155209, 14567, 112, 14416, 1930 మొదలగు నంబర్లను అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ షహబ్ ఖాన్ మాట్లాడుతూ.... పరిశుభ్రత, ఆరోగ్య పోషక విలువలు, గర్భిణీలు తీసుకోవాల్సి న జాగ్రత్తలు తగు చర్యల గురించి సూచించారు. అన్న ప్రసానం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, అక్షరభ్యాసం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమ్మక్క, కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, స్థానిక మహిళలు, గర్భిణీలు, బాలింత తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారు

- బిఆర్ఎస్ పార్టీపై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్న బిజెపి
- అక్రమంగా అరెస్ట్ చేసిన ఎమ్మెల్సీ కవితను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- గోదావరిఖని చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని, కవితను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై కక్ష్య సాధింపు ధోరణితో వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కవిత అరెస్ట్‌కు నిరసనగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీపై కక్ష్య సాధింపు చర్యలకు దిగుతుందని, అయితే తెలంగాణ ప్రజలు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సరైన సమయంలో సరైన గుణ పాఠం చెబుతారని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస పార్టీని లేకుండా చేయాలని కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపులో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌కు నిరసనగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్ల జెండాలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రశ్నించే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు పెంట రాజేష్, కల్వచర్ల క్రిష్ణవేణి, జనగామ కవిత సరోజిని, కన్నూరి సతీష్ కుమార్, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, జాహిద్ పాషా, చల్లగురుగుల మొగిలి, పిల్లి రమేష్, మెతుకు దేవరాజ్, చల్ల రవీందర్ రెడ్డి, ఆడప శ్రీనివాస్, అచ్చ వేణు, అందె సదానందం, మాదాసు రామమూర్తి, తోకల రమేష్, జడ్సన్, ముద్దసాని సంధ్యారెడ్డి, గుర్రం పద్మ, కోడి రామకృష్ణ తదితరులున్నారు.

# కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించి పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తేవాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
- టాస్క్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించి పెద్దపల్లి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తేవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సెంటర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఈ రోజుల్లో డిగ్రీలు, పీజీలు చేసిన ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదని, చదువు తగ్గట్లు స్కిల్స్ ఉంటేనే ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కావాలని అడగగానే మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి సెంటర్ ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. గతంలో జాబ్ మేళా ఏర్పాటు చేసి 1500 మందికి పైగా నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు దాదాపు 300 పైచిలుకు విద్యార్థులకు ఉద్యోగాలు రావడం జరిగిందని అన్నారు. జిల్లా నిరుద్యోగ విద్యార్థుల కోసం ఈ టాస్క్ స్కిల్ డెవలప్‌మెంట ప్రోగ్రాం ద్వారా 6 అంశాలతో విద్యార్థులకు స్కిల్స్ నేర్చుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో స్కిల్స్ నేర్పించే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, బిక్షపతి, మున్సిపల్ కౌన్సెలర్స్, టాస్క్ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ వారోత్సవాలు

**ఎలిగేడు, ప్రభాతవార్త :**
సఎలిగేడు మండలం ముప్పిరితోట, బుర్హామియాపేట గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల్లో శనివారం పోషణ అభియాన్ వారోత్సవాలను నిర్వహించారు. పిల్లలకు అక్షరాభాస్యం గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరిదేవి, అంగన్వాడి సూపర్వైజర్ సూర్యకళలు మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురికాకుండా కడుపులో ఉన్న పిల్లల ఎదుగదలకు తోడ్పడుతాయి అన్నారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు బాలింతలకు పాలు, గుడ్లు పోషకారాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పుష్పలత, పద్మ, ఏఎన్ఎం లత, ఆశ, సంధ్యలు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



# ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సం



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో (ఎస్సీ)పాఠశాల వార్షికోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోహెడ చంద్రమౌళి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసినత నృత్యాలు పలువురి ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆటపాటలు కేరింతలతో పాఠశాల ఆవరణంతా మార్మోగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మియాపురం మధుసూదనాచారి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే విహారయాత్ర మోరల్ వాల్యూస్ వంటివి ఉపాధ్యాయులు నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమం పాఠశాలలో సక్రమంగా జరుగుతుందని, విద్యార్థులు చదవడం, రాయడంలో ముందున్నారని ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అన్నారు. ఎంపీటీసీ పద్మప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణను అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ రామగిరి సుమన్, మాజీ వైస్ చైర్మన్ గడమల్ల కనకలక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోహెడ చంద్రమౌళి, ఉపాధ్యాయులు వల్లకొండ లత, సల్మాఖాతూన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల లబ్ధికోసమే కవితను అరెస్ట్-మాజీ ఎమ్మెల్యే రసమయి



**మానకొండూర్, ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసమే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రపన్ని బిఆర్ఎస్ నాయకురాలు కవితను అరెస్టు చేశారని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. శనివారం ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా మానకొండూర్ మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రసమయి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి అక్రమాలే

### బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటి కాదు అని చెప్పడానికి మాత్రమే ఈ అరెస్ట్ డ్రామా

### వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త.

గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి, అక్రమాలే జరిగాయని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆరోపించారు. వేములవాడలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు, ప్రశ్నల వర్షం కురిపించారు. కరీంనగర్ ప్రతిమ మల్టిప్లెక్స్‌లో దొరికిన 6.67కోట్ల డబ్బు ఎవరివని ప్రశ్నించారు. ఎన్నికల షెడ్యూల్ రాక ముందే విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేసేందుకు బిఆర్ఎస్ నేతలు ప్లాన్ చేశారని ఆరోపించారు. ఆర్టీసీ స్థలంను లీజుకు తీసుకొని ప్రతిమ మల్టీప్లెక్సీ కట్టారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కి అత్యంత సన్నిహితుడు వినోద్ కుమార్ దే ప్రతిమ మల్టీప్లెక్సీ అని అన్నారు. దీనిపై కెసిఆర్ సమాధానం చెప్పాలని అన్నారు. కటన్‌లో డబ్బులు ప్యాక్ చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను తిరస్కరించిన మళ్లీ డబ్బులు పంపిణీ చేయాలని చూస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కాలం చెల్లిందని, అందులో మిగిలేది కెసిఆర్, కెటిఆర్, హరీష్ మాత్రమేనని అన్నారు. 10 ఏళ్ల పాటు రాష్ట్రంను దోచుకున్న డబ్బులతో మళ్లీ ఎంపీ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి కామధేనుగా మారిందని, బతుకమ్మను కవిత కనిపెట్టిందా అన్నారు. జ్యోతి రావు పూలే, అంబేద్కర్ జయంతి, వర్ధంతిలకు పూలమాలలు కూడా కెసిఆర్ వేయలేదని, ఓ మహిళ అయి ఉండి మద్యం కుంభ కోణంలో కవిత ఇరుక్కోవడం సిగ్గు చేటని అన్నారు. కవిత అరెస్ట్ ఓ డ్రామా అని, బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటి కాదు అని చెప్పడానికి మాత్రమే ఈ అరెస్ట్ డ్రామా అని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఎన్ని డ్రామాలు వేసిన ప్రజలు నమ్మరని, రాష్ట్రంలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్‌కు వస్తాయని, ఇప్పటికే సర్వేలు చెప్పాయని అన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

### పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో పలు సిసి రోడ్లు, డ్రైనేజీ, బోరు, మోటార్, హైమాస్ లైట్లను, గూడూరు, చిప్పలపల్లె, వెంకట్రావ్‌పల్లె తాగునీటి సమస్య ఉన్నందున బోర్, మోటార్లు, చీకోడు, నామాపూర్‌లో సిసి రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి నిర్వహించి, పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలో ఇప్పటి వరకు దాదాపు 50లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే సిఎం రేవంత్ రెడ్డి తన మార్క్ చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి, ఎస్సీ సెల్, బిసి సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, శీల ప్రశాంత్, యూత్‌కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్, తాళ్ల విజయ్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భాను చందర్, గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను రెడ్డి, ఏళ్లం బాపు రెడ్డి, కొప్పు రమేష్, రాజారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొమురయ్య, సీనియర్ నాయకులు ముద్దం రాజు రెడ్డి, వెలుముల రాంరెడ్డి, మాదాసు అనిల్, మాజీ సర్పంచ్ ఒరుగంటి తిరుపతి, దీటి నర్సింలు, యగండ్ల మల్లేష్, ఉచ్చిడి బాల్‌రెడ్డి, కొండయ్య, దశరథం, మాదూరి కిషన్, మమిండ్ల ఆంజనేయులు, వంశీ, బండి శ్రీకాంత్, సద్ది మధు, నల్ల చారి, శ్రీనివాస్ రెడ్డి, బాబు, డాక్టర్ శ్రీను తదితరులున్నారు.

# 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### – జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలోపకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని, జిల్లాలో 7728 మంది పరీక్షలు వ్రాస్తున్నారని, వారి కోసం 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులు ఇబ్బందులు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా రాసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్ష మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.50గంటల వరకు జరుగుతుందని, సైన్స్ పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో మహిళా కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీ బండి సంజయ్ ఎంపీ నిధుల నుంచి మూడు లక్షల రూపాయలు మంజూరు కాగా బిజెపి మండల అధ్యక్షులు అంజా గౌడ్, కిసాన్ మెర్చ మండల అధ్యక్షుడు వరి వెంకటేష్ అధ్యక్షతన మహిళా కమ్యూనిటీ సంఘం ఆధ్వర్యంలో ప్రహరీ గోడ నిర్వాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అక్కడ రాజు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గౌతం రావు, ఎంపిటిసి బాల కిషన్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, గూడెం మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస రావు, కనుకయ్య, బిక్షపతి, శంకర్, రాజమల్లయ్య, దుర్గయ్య, శ్రీనివాస్, పర్శ రాములు, మహిళా సంఘం సభ్యులు భారతమ్మ, లీలవ్వ, శంకరవ్వ, లాస్మవ్వ, లక్ష్మి, బాల్ నర్సవ్వ, ఎల్లవ్వ, సరోజన, నాయకులు మహేష్, మల్లయ్య తదితరులున్నారు.



# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుంచి వివిధ పాఠశాలలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 10వ తరగతి పరీక్షలు వ్రాయబోతున్న విద్యార్థుల కోసం ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలు, పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలు సంసిద్ధమయ్యాయని మండల విద్యాధికారి బూక్య బాన్నాజీ తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మండలంలో 537 మంది విద్యార్థులు వ్రాయబోతున్నారని, అన్ని రూములలో విద్యుత్ సౌకర్యం, నీటి వసతి, అన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని సూచించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రాజిరెడ్డి, సిఎస్ రవీందర్, దేవయ్య, ఎంఆర్‌సి సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, తుమ్మ రాజేందర్ పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

# ఓటు వినియోగం పట్ల అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్వీప్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్లలో శనివారం మహిళా సమాక్యల సమావేశం నిర్వహించి, ఓటు వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ద్వారకా నగర్, అంబేద్కర్ నగర్, చంద్రబాబు కాలనీలలో నిర్వహించిన సమావేశాలలో రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పాల్గొని ఏప్రిల్ 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు నమోదు చేసుకునేలా ఇంటింటికి అవగాహన కల్పించాలని కోరారు. ఫారం 6, 7, 8లపై అవగాహన కల్పించారు. నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో మెప్మా టిఎంసి శ్వేత, సిఒలు ఊర్మిళ, సమంత, కవిత, ఆర్‌పిలు, స్వశక్తి మహిళా సంఘాల సమాక్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా, పర్యవేక్షకులు తిరుపతి రావు, శేష వస్త్రం కప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండివేములవాడ

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో నేడు ముత్తారంలో జరిగే బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరవుతారని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి



మంథని సిఐ వెంకటేశ్వర్లు

మంథని - ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదవతరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మంథని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని జిల్లా పరిషత్తు హైస్కూల్‌లోని పదవతరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్లు , పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని విద్యార్థులు చదువుపైన దృష్టిసారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. చదువును ఎన్నడూ నిర్లక్ష్యం చేయరాదన్నారు. చదువు మంచి భవిష్యత్తు ఇస్తుందన్నారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ఏలాంటి ఆందోళనలు చెందవద్దని ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట కృష్ణ, ఇంచార్జీ హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయుడు రాజిరెడ్డి, డాక్టర్ దొమ్మాటి రవి, మహేందర్, ఉమాసుందరి, శ్రీనివాస్, శంకర్, వినీత, శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరనసగా మంథనిలో బిఆర్ఎస్ ధర్నా

మంథని - ప్రభాతవార్త

పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతున్న నేపథ్యంలో ఒక రోజు ముందు రాజకీయ ఎత్తుగడలో భాగంగా బిజెపి ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ శనివారం మంథనిలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. నియోజకవర్గం ఇంచార్జీ పుట్ట మధు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీపైన కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు కక్షపూరి ంతంగా వ్యవహారిస్తున్నాయని ఇదే క్రమంలో ముందస్తు సమాచారం లేకుండా మహిళా ప్రజాప్రతిని అరెస్టు చేయటం అప్రజాస్వామికమన్నారు. కవిత అరెస్టును ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. ఈ ధర్నాలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, నాయకులు తగరం శంకర్‌లాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ కాయతి సమ్మయ్య,మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్,మంథని లక్ష్మణ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా ఇనుముల



మంథని - ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహసభ జిల్లా కన్వీనర్‌గా డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్‌ను నియమిస్తు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అద్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు శనివారం నియామాక పత్రం అందించారు. హైదరాబాద్ లోని కాచిగూడలో మున్నూరుకాపు మహాసభ కార్యాలయంలో పలువురు కుల పెద్దల సమక్షంలో ఆయనకు నియామాక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అద్యక్షుడు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల్లో మంథని ప్రాంతలోమున్నూరు కాపు సంఘం కోసం అనేక కార య్రక్రమాలు నిర్వహించి కుల సమస్యలపైన పోరాటం చేసిన వ్యక్తి సతీష్ అని ఆయన కొనియాడారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి కుల సోదరుల ఐక్యతకు కృషిచేయాలని ఆయన కోరారు. జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో జిల్లా మున్నూరు కాపు కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావుకు రాష్ట్ర కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో డిమాండ్ చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి ఈ అంశాన్ని చేర్చి ఇటీవల జరిగిన క్యాబినేట్‌లో మున్నూరు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయటం పట్ల మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొంతం సురేష్‌బాబు, మహసభ మ్యారేజ్‌బ్యూరో కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, వేణుగోపాల్, అయిలి శ్రీనివాస్, ఆనంద్‌కుమార్, బాస్కర్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బిసి మహిళను మున్సిపల్ చేర్మన్‌గా ప్రకటించాలి

- మాజీ వైస్ చైర్మన్ కుమార్

మంథని - ప్రభాతవార్త


మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బిఆర్ఎస్ పార్టీ మాదిరిగానే బిసి మహిళలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు రాష్ట్రంలో కార్పొరేషన్లు ప్రకటించటం హర్షణీయమని అదేవిధంగా మంతని మున్సిపల్‌లో బిసి చైర్‌పర్సన్ అవిశ్వాసం ద్వార తొలగించి తిరిగి బిసి మహిళనే నియమించాలని ఆయన అన్నారు. గతంలో ఉన్న విధంగానే బిసి మహళను చైర్‌పర్సన్‌గా ఎస్సీని వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, ఎంపిటిసి పెగడ శ్రీనివాస్, నాయకులు మంథని లక్ష్మణ్, కనవేన శ్రీనివాస్, మిట్ట సత్యనారాయణ, రొడ్డ శ్రీనివాస్, పొట్ల శ్రీకాంత్, ప్రణీత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన మారుపాక ప్రశాంత్ అనారోగ్యంతో బాధ పడుతుండగా, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూపాయలు 17వేల చెక్కును శనివారం బాధితునికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎనగంటి శంకర్, మాజీ ఉప సర్పంచ్ గసికంటి ప్రభాకర్, సింగల్ విండో మాజీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరుకు కృషి చేసిన ఆది శ్రీనివాస్‌కు మాజీ సర్పంచ్ ఎనగంటి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.



# పోతారంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పోతారం గ్రామంలో సిసి రోడ్డు పనులను మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం శనివారం ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నిధులు మంజూరు కాగా, సిసి రోడ్డు నిర్మాణం పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ నాయకులు చెలుకల జితేందర్, వెంకట్రాజం, నర్ర మల్లయ్య, కిరణ్, బండ సమ్మయ్య, కొంరయ్య, ఓదెలు, శ్రీశైలం, కాంతయ్య, రాజయ్య, కిషన్ తదితరులున్నారు.



మంథని వార్త
మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

# గ్రందాలయాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపిపి కొండ శంకర్

మంథని రూరల్ - ప్రభాతవార్త



నిరుద్యోగ యువతీ యువకులు, విద్యార్థులు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రందాలయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంథని ఎంపిపి కొండ శంకర్ అన్నారు. శనివారం మంథని మండలం కన్నాల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రందాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాటా ్లడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పౌర పఠన మందిరం (గ్రందాలయం) జిల్లా గ్రందాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ గ్రందాలయాల్లో నిరుద్యోగులు పోటీ పరిక్షలకు ఉపయోగ పడే పుస్తకాలతో పాటు వివిధ పుస్తకాలను అందుబాటులో ఉంచటం జరుగు తందన్నారు. వీటిని నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి స్వరూప్‌రెడ్డి, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ఆరిఫ్, గ్రామ స్పెషలాఫీసర్ హేమలత, జిల్లా గ్రందాలయం ఇంఛార్జీ భారతి, జిల్లా గ్రందాలయ మాజీ డైరక్టర్ గుడిసె గట్టయ్యయాదవ్, కన్నాల రెడ్డి సంఘం అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పంచాయితీ కార్యదర్శితో పాటు పలువురు పాల్గొన్నారు.

# పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

- మంత్రి శ్రీధర్‌బాబు చిత్ర పటానికి పాలాభిషేకం



ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనతో ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పెరిక కులస్తుల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెరిక కుల రాష్ట్ర అధ్యక్షుడు ముత్తినేని వీరయ్య చిత్ర పటాలకు పెరిక కులస్తులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుతో పెరిక కులస్తులు ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోహద పడుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందుల ఆనంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుండే రాజేశం, దుండే రాజేందర్, కోట రాజేశం, రవి తదితరులున్నారు.

# విస్తృత తనిఖీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల క్రయ విక్రయాలను జరుపుతున్న దుకాణాలను గుర్తించడానికి శనివారం రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆధ్వర్యంలో లక్ష్మినగర్, కల్యాణ్ నగర్‌లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 50 కిలోల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఆయా దుకాణాల నిర్వహకుల నుంచి మొత్తం 9వేల రూపాయలు జరిమానాగా వసూలు చేశారు. ఈ తనిఖీలలో హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మధూకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్‌తోపాటు నగర పాలక సంస్థ శానిటరీ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



కోరుట్ల, ప్రభాతవార్త

వాసవీ క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో స్థానిక గడిబురుజు వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి శ్రీకాంత్, రేగొండ మహేష్‌లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లంకి శివ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, సీనియర్ సిటిజన్ సభ్యులు, వాసవీ వనిత సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



మెటుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:-

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆధ్వర్యంలో అమరజీవి ఘనంగా జరుపబడినవి స్థానిక గాంధీ చౌరస్తాలో గల గాంధీ విగ్రహం ముందు పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి ఏర్పరిచి వారి చిత్రపటానికి ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారం బద్రి గారు మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు గారు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కోటా సుమన్ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్ మీ రవి దొంతుల లక్ష్మీనారాయణ కొత్త నవీన్ చకినం వేదార్నాథ్ చాడ సురేష్ కోట జీవన్ బందారి శివ బండారి, శివ బండారి ప్రసాద్ పడిగెల పవన్ చిట్టిమిల్లి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్నాభాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ



మెటుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:-

మెటుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్టుపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాల ఉర్దూ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే మెట్టుపల్లి మండల ఉన్నత పాఠశాలలో మున్నాభాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలతో పాటు మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, మున్నాభాయ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చౌటుపల్లి మల్లేష్‌లు వేర్వేరుగా మాట్లాడుతూ...విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయలని మానసికంగా ఉల్లాసంగా ఉంటూ పరీక్షలపై దృష్టి పెట్టాలని ఇందోళన చెందొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ మద్రి భాస్కర్, క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ దుద్దుల తిరుపతి, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు



మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా యాగశాలలో ఉత్సవమూర్తులకు అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో అంజయ్య, మల్యాల రెండవ ఎస్ఐ కుమారస్వామి, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



మెటుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:-

మెటుపల్లి పట్టణంలో శాస్త్రీ చౌరస్తాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ నాయకులు ప్రధాని మోడీ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పిలుపు మేరకు మెట్పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో కోరుట్ల నియోజవవర్గ బీఆర్ఎస్ నాయకుఉల రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ప్రొసీడింగ్ అందజేత

మెటుపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:



వెంటుపల్లి మండలంలోని జగ్గాసాగర్ కొండస్వామి ఆలయ ప్రాంగణంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎంపీ అరవింద్ 4 లక్షల రూపాయల నిధులు వంజూరు చేయగా....ప్రొసీడింగ్ కాపీని ఆలయ చైర్మన్ డబ్బ రాజారెడ్డికి శనివారం ఉదయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు బోగ గంగాధర్; దువ్వ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

ఇబ్రహీంపట్నం, మార్చి 16, ప్రభాతవార్త:-



మండల కేంద్రంతో పాటు గోదూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జడ్పిటీసి కంటం భారతి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో రాజ్యసభ సభ్యులు జోగిని పెల్లి సంతోష్ కుమార్, ఎంపీ నిధులు 14 లక్షలతో అభివృద్ధి పనులక ఈదులు మంజూరు అయ్యాయని, గోధూర్, ఇబ్రహీంపట్నంలో మండల పరిషత్ నిధులు 7 లక్షల 40 వేలతో హై స్కూల్‌లో వేదిక నిర్మాణం గోధూర్‌లో అంబేద్కర్ రీడింగ్ రూమ్‌కు నిధులను వెచ్చించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ చిన్నారెడ్డి, మండల అధ్యక్షుడు దశరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ నేమూరి లత, నాయకులు కంఠం రమేష్, జాజాల జగర్‌రావు, మామిడి సురేష్ రెడ్డి దొంతుల తుకారం మరియు తదితరులు పాల్గొన్నారు.

## కవిత అరెస్టు పై నల్ల బ్యాడ్జీలతో బిఆర్ఎస్ నాయకుల నిరసన

మల్యాల, ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, బిజెపి, నరేంద్ర మోడీ డౌన్... డౌన్... అంటూ శనివారం మల్యాల బిఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మాజీ సర్పంచులు మిట్టపల్లి సుదర్శన్, బద్దం తిరుపతి రెడ్డి, నల్లాల లచ్చన్న, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వేణురావు, శ్రీనివాస్ గౌడ్, గుడిసె రవి, చిన్న దుర్గయ్య, రాజాబాబు, నరేష్, చందు, రంజీత్ పాల్గొన్నారు

## నాగారం హన్మాన్ ఆలయ కమిటీ బాధ్యతల స్వీకరణ



రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలోని నాగారం హన్మాన్ ఆలయ నూతన కమిటీ చైర్మెన్, సభ్యులు బాధ్యతలు స్వీకారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో విక్రమ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయగా, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ చైర్మెన్‌గా దాసరి గంగాధర్, సభ్యులు కల్లెడ రాజు, రాయిళ్ల ప్రభాకర్, నారంశెట్టి మనోజ్, ఒజెల్లా రాజారెడ్డి, నోముల జ్యోతి, సందెలు గణేష్‌లకు నియమాక పత్రాలు అందజేశారు. అనంతరం మాజీ ఆలయ చైర్మెన్ సత్యనారాయణకు నూతన క మిటీ సభ్యులు వీడ్కోలు శనివారం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భరత్‌శర్మ, సతీష్‌శర్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు మ్యాకల రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మ్యాకల అనురాధ, కొయ్యాడి మహిపాల్, ఎద్దండి దివాకర్, బాపురపు నర్సయ్య, కుటకం రాజేశం, నాగరాజు, రాంరెడ్డి, రాజేష్, షాకీర్, రాకేష్‌లు పాల్గొన్నారు.

## పద్మశాలీల కార్పోరేషన్ ఏర్పాటు హర్షనీయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల పద్మశాలీ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేయడం హర్షనీయమని 9వ వార్డు కాంగ్రెస్ నాయకులు వీరబత్తిని దశరథం అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వం పద్మశాలీలను విస్మరించదని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పద్మశాలీ కార్పోరేషన్ ఏరా ్టటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దీనికి సంఘీభావంగా పద్మశాలీలంతా ఐక్యంగా ఉండి కాంగ్రెస్ ఆదరించాలన్నారు. కార్పోరేషన్ ఏర్పాటుకు సహకరించిన జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావులు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## గంగపుత్రుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



గంగపుత్రుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ ఫిషర్మెన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఇట్యాల రాజేందర్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గంగపుత్ర కార్పోరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గంగపుత్ర కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, గత ప్రభుత్వ హయంలో కార్పోరేషన్ ఏర్పాటు కోసం ఎన్నిసార్లు పోరాటాలు చేసినా పట్టించుకోలేదన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని, గంగపుత్ర కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతో నిరుపేదలైన గంగపుత్రులు అభివృద్ధి చెందుతారన్నారు.

## గుర్తింపు కార్డులు పంపిణీ



ఇబ్రహీంపట్నం, మార్చి 16, ప్రభాతవార్త:-

మండలంలోని డబ్బా గ్రామంలో శనివారం సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, గౌడ్ సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఏ గ్రామంలోనైనా గీత కార్మికులకు అందజేసిన గుర్తింపు కార్డులు తప్పులుంటే, కొత్తవి కావాలన్న అందరికీ తొందరలోనే గుర్తింపు కార్డులని ఇప్పిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ళ సుభాష్ గౌడ్, గౌడ్ సంఘం అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ళ సత్యం గౌడ్, కానిస్టేబుల్ రామ్ చరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వస్త్ర తయారీ ఆర్డర్ల కోసం కృషి చేయాలి

- ఆసక్తి గల ఆసాములకు సూరత్‌లో శిక్షణ ఇస్తాం
- సెప్టెంబర్ నాటికి పాత బకాయిలు చెల్లించేలా చర్యలు
- నేత కార్మికులకు అందాల్సిన సబ్సిడీలను సకాలంలో అందిస్తాం
- పరిశ్రమ మనుగడకు ప్రభుత్వం పూర్తి సహకారం
- చేనేత జౌళి శాఖ సంచాలకులు అలుగు వర్షిణి
- నేతన్నల సమస్యల పరిష్కారంపై కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశం



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 16, ప్రభాతవార్త:** సిరిసిల్ల నేత కార్మికులు, ఆసాములు ప్రైవేటు వస్త్ర పరిశ్రమకు సంబందించిన ఆర్డర్ల సాధన దిశగా కృషి చేయాలని చేనేత జౌళి శాఖ సంచాలకులు అలుగు వర్షిణి అన్నారు. శనివారం చేనేత జౌళి శాఖ సంచాలకులు అలుగు వర్షిణి నేత కార్మికుల సమస్యల పరిష్కారంపై జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సంబందిత కార్మిక సంఘాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అలుగు వర్షిణి మాట్లాడుతూ పరిశ్రమల మనుగడకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అదే సమయంలో పూర్త స్తాయిలో ప్రభుత్వంపై ఆదారపడడం మంచిది కాదన్నారు. ప్రైవేటు రంగంలో ఉన్న అవకాశాలను అన్వేషించాలని తెలిపారు. ప్రభుత్వం ఉన్న అవకాశాల మేరకు మాత్రమే బట్ట తయారీ కోసం ఆర్డర్లు ఇవ్వడం జరుగుతుందని త్వరలో సిరిసిల్లతో పాటు నారాయణపేట, చౌటుప్పల్ లాంటి ప్రాంతాలలో సైతం చేనేత క్లస్టర్లు వస్తాయని ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే పని కల్పించే అవకాశం ఉండదన్నారు ప్రైవేటు రంగంలో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఆసక్తి ఉన్న ఆసాములు, నేతన్నలను బృందంగా ఏర్పాటు చేసి సూరత్‌లో వస్త్ర పరిశ్రమ పనితీరు పట్ల అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమిళనాడు, సూరత్ వంటి ఇతర ప్రాంతాలలో ఉన్న వస్త్ర పరిశ్రమల వద్ద నుంచి మన వద్ద అందుబాటులో ఉన్న టెక్నాలజీ ప్రకారం రూపొందించే బట్ట ఆర్డర్లు సాదించే ప్రయత్నం చేయలన్నారు. చేనేత రంగంలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక, ప్రింటింగ్, ప్రాసెసింగ్, కట్టింగ్ యూనిట్స్ తదితర అంశాలను అవగాహన కల్పించుకుని సొంత పెట్టుబడితో వ్యాపారం ప్రారంబించాలనుకునేవారికి వసతి సౌకర్యం కల్పిస్తామని వర్షిణి తెలిపారు. చేనేత రంగంలో నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలని బ్యాంకు రుణాల ద్వారా కొత్త యంత్రాలు కొనుగోలుకు ప్రభుత్వం అవసరమైన సహయ సహకారాలు అందిస్తామని అనవసరంగా దర్నాలు, పోరాటాలు చేయవద్దన్నారు. మనం తయారు వస్త్రంలో మంచి నాణ్యత ఉంటే అధిక ఆర్డర్లు వస్తాయన్నారు. ప్రభుత్వం నూలుపై అందించే సబ్సిడీని ఎప్పటికప్పుడు సకాలంలో విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పాత బకాయిలను సైతం సెప్టెంబర్ నాటికి అందించడం జరుగుతుందని తెలిపారు. గత ఏడు సంవత్సరాల నుంచి బతుకమ్మ చీరలు, ప్రభుత్వ బట్టలకు సంబందించిన ఆర్డర్లు అందిస్తున్నప్పటికి ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని ప్రభుత్వంపైనే ఆదారపడకుండ బహిరంగ మార్కెట్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రైవేటు రంగంలో నిలదొక్కుకునేందుకు నేత కార్మికులకు అవసరమైన సహయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని ప్రతి ఒక్క నేత కార్మికుడు తప్పని సరిగా టి నేతన్న యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు తమ డిమాండ్‌లను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జౌళి శాఖ ఎడి సాగర్, నేత కార్మిక సంఘాల నాయకులు, ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తు పదార్ధాలను తరమి కోట్టడంలో విద్యార్ధులు భాగస్వామ్యం కావాలి

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** గంజాయి మత్తు పదార్ధాలను తరమి కోట్టడంలో విద్యార్ధులు భాగస్వామ్యం కవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ విద్యార్ధులకు సూచించారు. శనివారం పట్టణంలోని నర్సింగ్ కాలేజిలో యాంట్రి డ్రగ్స్ క్లబ్ అధ్వర్యంలో చిత్రలేఖనం వ్యాసరచన పోటిలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఉమెన్ సేఫ్టీ మహిళ రక్షణ చట్టాల గురించి,ర్యాగింగ్ ఈవిటిజింగ్,పోక్స్ యాంటి హ్యుమెన్స్ ట్రాపికింగ్‌లపై సోషల్ మీడియా సైబర్ నేరాలపై అవగాహన కల్గియిండాలని అన్నారు. విద్యార్థినిలు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని వేదింపులకు సంబందించి ఏదైన చిన్న సంఘన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు టీచర్స్‌లకు తెలియజేయాలని అన్నారు. జిల్లాలో మహిళలు,బాలికలపై జరుగుతునన నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీం విద్యా సంస్ధలు బస్టాండ్ పని చేసే ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో నిరంతరం పోకిరీలపై నిఘ ఉంచడం జరుగుతుందని అన్నారు. మహిళ చట్టాలపై అవగాహన కల్గియిండాలని అన్నారు. ఎవరైన వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా ఉద్ధేశపూర్వకంగా వెంబడించిన 100 నెంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. మాద్యకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అందుబలో భాగంగా విద్యర్ధులు,ఉపాధ్యాయిల భాగస్వామ్యంతో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. యువత గంజాయి లాంటి మత్తు పదార్ధలతో బానిసలై తమ అమ్యూలమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి చంద్రశేఖర్,సిఐ రఘుపతి, షీటిం ఏఎస్ఐ ప్రమీలా, ప్రియాంక, రమదేవి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలోనే మేధాశక్తి పెంపు

# అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో శనివారం రోజున గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయంను అదనపు కలెక్టర్ అరుణశ్రీ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలతో పాటుగా,క ాంపిటిటివ్ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఉపయోగపడతాయన్నారు. గ్రంథాలయంలోనే మేధాశక్తి పెంపొందితుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,ఎంపీడీవో పద్మజ,ఎంపీవో కిరణ్, గ్రంథాలయ సెక్రెటరీ,పంచాయతీ కార్యదర్శి సతీష్,తదితరులు పాల్గొన్నారు.



## రబీ 2022-23 రైస్‌ను సకాలంలో

# అన్ని రైస్ మిల్లర్లు బిడ్డర్లకు అప్పగించాలి

- అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్ లాల్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రబీ 2022-23 సీజన్‌లో ధాన్యం టెండర్లు పూర్తి చేశామని, అట్టి టెండర్ అర్హత పొందిన సంస్థకు రైస్ మిల్లర్లు సకాలంలో ధాన్యం అప్పగించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై కమిషనర్ వారిచే నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, పౌరసరఫరాల శాఖ అధికారి, పౌర సరఫరాల సంస్థ మెనేజర్‌లతో కలిసి పాల్గొన్నారు. రబీ 2022-23 రైస్ డెలివరీ, ఖరీఫ్ 2023-24 సిఎంఆర్ రైస్ డెలివరీ, 2023-24 ఈ ఆసంగి పంట కొనుగోలు సన్నద్ధతపై పౌరసరఫరాల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించి, వానా కాలం2023-24 సీజన్‌కు సంబంధించిన సిఎంఆర్ డెలివరీని అందరూ మిల్లర్లు మొదలు పెట్టి, సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రబీ 2023-24 సీజన్‌లో ధాన్యం సేకరణకు అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ మెనేజర్ ఎం.శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ప్రధాని మోడీ పర్యటన

## జగిత్యాలలో ట్రాఫిక్ ఆంక్షలు

### పదవ తరగతి విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ముందుగా వెళ్లాలి

### జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 18న జగిత్యాలలో బహిరంగ సభ సందర్భంగా పలు ఏరియాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా కేంద్రంలోనికి ఆదివారం సాయంత్రం నుండి సోమవారం సాయంత్రం వరకు భారీ వాహనాల అనుమతి లేదన్నారు. ఆదివారం, సోమవారం ఎటువంటి డ్రోన్లు పట్టణంలో ఎగురవేయడానికి అనుమతి లేదన్నారు. అదే రోజు ఎస్ఎస్‌సి పరీక్ష ఉండటంతో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వీలైనంత త్వరగా చేరుకోవాలని సూచించారు.

**ట్రాఫిక్ డైవర్షన్ :** కరీంనగర్ నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు ధరూర్ వద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్లవలసి ఉంటుంది. నిజామాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు తాటిపల్లి బైపాస్ ద్వారా ధరూర్ పెద్ద కెనాల్ మీదుగా వెళ్లవలసి ఉంటుంది. ఉన్న ధర్మపురి నుండి కరీంనగర్ వైపు వెళ్లేవారు తమ వాహనాలను పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా, ధరూర్ వద్ద పెద్ద కెనాల్ వైపు వెళ్లవలసి ఉంటుంది. కరీంనగర్ నుండి ధర్మపురి వైపు వెళ్లేవారు తమ వాహనాలను ధరూర్ వద్ద పెద్ద కెనాల్ వైపు నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా పొలాస వైపు వెళ్లవలసి ఉంటుంది. ధర్మపురి నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా, ధరూర్ వద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్లవలసి ఉంటుంది.

## కాంగ్రెస్ అధిష్టానం వద్దకు చేరిన

# పెద్దపల్లి ఎంపి అభ్యర్థి ఎంపిక

- అధిష్టానం పరిశీలనలో ముగ్గురు పేర్లు



**మంథని - ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి ఎంపికి అధిష్టానం చేతిలోకి వెళ్లిపోయింది. టిపిసిసి నుండి ముగ్గురు పేర్లను ప్రతిపాదిస్తూ డీల్లీ అధిష్టానానికి సిపారసు చేసినట్లు తెలిసింది. వీరిలో మాల సామాజిక వర్గం నుండి చెన్నూరు ఎమ్మెల్యే తనయుడు గడ్డం వంశీకృష్ణ, మాదిగ సామాజిక వర్గం నుండి ప్రముఖ పారిశ్రామిక వేత్త, చిన్నచిత్రాల నిర్మాత ఆసంపల్లి శ్రీనివాస్‌తో పాటు మాజీ ఎంపి చెలిమల సుగుణకుమారి పేరును అధిష్టానం పరిశీలనకు పంపించినట్లు తెలిసింది. కాగా అధిష్టానం ఈ ముగ్గురి వివరాలు సేకరించి ఎవరికి టికెట్ కేయిస్తే విజయం సాధిస్తారు అని పార్టీ క్యాడర్‌తో పాటు ఇంటలీజెన్సీ వర్గాల ద్వార తెలుసుకుంటుంది. మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీకృష్ణ వ్యక్తిగతంగా తనకంటు ఏలాంటి ప్రత్యేకత లేకున్నా అతని తాత దివంగత మాజీ మంత్రి వెంకటస్వామి, తం డ్రి వివేక్ వెంకటస్వామి చెన్నూరు ఎమ్మెల్యే, పెద్దనాన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఉన్నారు. వీరు అధిష్టానం వద్ద ఒత్తిడి తీసుక వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త చిన్నచిత్రాల నిర్మాత ఆసంపల్లి శ్రీనివాస్ కొత్త అభ్యర్తి కావటంతో ఇతనిపైన ప్రజల్లో ఏలాంటి ఆరోపణలు కాని విమర్శలుకాని లేని వ్యక్తి.పైగా ఎక్కువ జనాభా ఉన్న మాదిగకులస్థులందరు శ్రీనివాస్‌కు మద్దతు తెలుపటంతో పాటు టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. మరో అభ్యర్థి మాజీ ఎంపి చెలిమెల సుగుణకుమారి ఈమె ఎంపిగా పదవి కాలం అయిపోయిన తరువాత నేటి వరకు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో లేకుండా పోవటంతో పాటు కాంగ్రెస్ పార్టీలో ఆమెకు ఏలాంటి క్యాడర్‌లేదు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం మాల సామాజిక వర్గానికి ఇస్తే వంశీకృష్ణ, మాదిగ సామాజికి వర్గానికి టికెట్ ఇస్తే ఆసంపల్లి శ్రీనివాస్‌కు ఇచ్చే అవకాశం ఉంది. కాగా నేడో రేపో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిష్టానం ప్రకటించే అవకాశం ఉంది.